Regd No H. 18

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 17-7-70

వాసవీ ప్రొవిషన్ స్టోర్స్
స్టోహవుస్‌పేట - నెల్లూరు.
మీ యింటి ముంగిటో మీ వెలసటి దిబ్బర సామానంతా ఒకేసారి వచ్చివుంటుంది.
మీ పట్టీని పంపండి.
ఒకసారి పలుకరించండి.
ఫోన్ : 917.

శోణాద్రి శైశు

స్థాపకులు : నెల్లూరు వెంకటాద్రినాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 28

కంటద్దాలు
ది
డాక్టర్లు నిర్ణయించిన కంటద్దాలు,
ధరలు అనుకూలముగల చోటనే
సరసమగు ధరలకు
విక్రయించబడును.
టి. వి. యం. కృష్ణారావు,
A. M Inst. B E.
శారదా రేడియో ఆప్టికల్స్,
(వేలుమొదలియార్ వడ్డుసాహు ప్రక్కన)
ట్రంకురోడ్డు - నెల్లూరు.

'స్టే'లకు ప్రయత్నం

నాలుగు సమితులలో ఎన్నికలు నిలుపుదలకు హైకోర్టులో దావాలు

పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికలలో ఎన్నికంగాలలో పోరాటం జరపబోగాని అవకాశముందో, అన్నికంగాలను పూర్తిగా విరిదిపోగించుటకుపంజున్నారు మన రాజకీయ వాదులు. బలోపేతులకు కోర్టులుబాగా సహాయకారిగా వుంటున్నవి; కాస్త పూపిరి సలుపుకోడానికి కోర్టులు శరణ్యమవుతున్నవి. పంచాయతి ఎన్నికలు జరగకుండా స్టేలు తెచ్చినవి. ఆ పని దాటి, సమితి ఎన్నికలు దగ్గరపడేసరికి, ఆ ఎన్నికలు కూడా జరగకుండా కోర్టుప్రమేయం అపేక్షించబడింది. ఓటర్ల ను చేర్చించడం మొదలు, ఓట్లు కాపాడుకోవడంవరకు; ఎన్నికలు జరిపించుకోవడం మొదలు, ఎన్నికలు నిలుపుదల చేసుకునేవరకు అడుగడుగున హారాటమే, అడుగడుగున అడ్డంకులే! ఈ అనారోగ్యకర, విద్వేష వాతావరణంనుండి ఆవిర్భవిస్తున్న పంచాయతీ రాజ్య సంస్థలు ప్రజలపాలిటి శాపాలేకాని, వరాలు కావు!

ఇప్పుడు ఇందుకూరుపేట, ఉదయగిరి, గూడూరు, బుచ్చి, సమితిఎన్నికలు నిలుపుదల చేస్తూ 'స్టే' వుత్తరువు లివ్వవలసిందిగా హైకోర్టులో రిట్‌లు దాఖలుచేయబడి విచారణ జరుగుతున్నది. గురువారంవరకు స్టేలు ఇవ్వలేదు. రిట్ దరఖాస్తులపై విచారణమాత్రం సాగుతున్నది; ఈరోజేమైనా స్టే ఇస్తారో లేక ఒకేసారి విచారణ పూర్తి చేసి తీర్పు యిస్తారో చూడవలసివుంది. ఇందువంటి రిట్‌లు రాష్ట్రమంతటినుండి 50 వరకు వున్నాయట.

ఇందుకూరుపేట, ఉదయగిరి రిట్‌లు శ్రీ పి. ఎ. చౌదరి; గూడూరు రిట్ శ్రీ అమంచర్ల గంగాధరరావు; బుచ్చి రిట్ శ్రీ పి. సి. రెడ్డి, శ్రీ వెజవాడ శ్రీకృష్ణారెడ్డి దాఖలు చేసినట్లు తెలుస్తున్నది. గూడూరు రిట్‌లో వాది శ్రీ కొండూరు వెంకటరాజుగారని, బుచ్చి రిట్‌లో వాది శ్రీ పొడ్డ లక్ష్మినరసారెడ్డిగారే ననికూడా తెలుస్తున్నది. ఇందుకూరుపేట, ఉదయగిరి రిట్‌లలో వాదులెవరైందీ తెలియరేదు.

పంచాయతీ ఎన్నికలు పూర్తి కాకుండ సమితి ఎన్నికంను జరపగూడదనేది పిరి వాదాల్లో ఒక అంశంగా వున్నట్లుంది. పంచాయతి సమితుల చట్టంలోని 4 వ సెక్షన్ ప్రకారం సమితుల నిర్మాణం సక్రమంగాదని, అ అధికారం శాసననభదేనని,

—కొరవ 4 వ పేజీలో

తుదిక్షణంలో రంగంలోకొచ్చిన సర్పంచ్‌లు

నెల్లూరు జిల్లాలోని వివిధ సమితుల్లో ఆఖరు క్షణంలో కొందరు సర్పంచ్‌లు రంగంలోకి వచ్చారు. ఆ వివరం–

కావలి సమితిలో హైకోర్టు స్టేలు తొలగిపోయిన తర్వాత మొన్న 15 తేది ఐదు పంచాయతీల్లో జరిగిన ఎన్నికల్లో ఈక్రింది సర్పంచ్‌లు ఎన్నుకోబడ్డారు. దామదల– వంపేరు రంగారెడ్డి, అన్నగారిపాలెం– నువ్వులెట్టి వెంకయ్య, కమ్మవారిపాలెం– దిండం బసవయ్య నాయుడు, సోమవరప్పాడు– జనపాల రామిరెడ్డి, తుమ్మలపెంట– పామంజి ముత్యాలయ్య. వీళ్ళు ఐదుగురూ అయ్యపరెడ్డి ప్రత్యర్థులట; అంటే యానాదిరెడ్డి అనుకూలురు.

తొలుత పంచాయతీ ఎలక్షన్లప్పుడు నామినేషన్లే వేయకుండా ఎన్నికల్ను బాయ్‌కాట్ చేసిన ఇందుకూరుపేట సమితిలోని పిడతా పోలూరు, నూళ్లూరుపేట సమితిలోని దామరాయ, చంద్రాసికుప్పంలలో మొన్న 14 తేది ఎలక్షన్లు జరిగినప్పుడు యీ క్రిందివారు సర్పంచ్‌లుగా వీరగ్రీవంగా ఎన్నుకోబడ్డారు: పిడతా పోలూరు– నాగారెడ్డి నరసారెడ్డి, దామరాయ– మాగర్ల లక్ష్మయ్య, చంద్రాసికుప్పం– మంగళ చెంచురెడ్డి. పిడతా పోలూరు చెందిగాని నూళ్లూరుపేటలోని యీ రెండు ఫలితాలకు ఎక్కడలేని గిరాకీ వుంటుండి. మళ్లీద్దరూ లేపు సమితి ఎన్నికల్లో ఎట్లాపోతారో?

అత్యకూటుసమితి వందిపాడులో వింజిమూరిసమితి నందిగుంటలో మొన్న 14 తేది జరిగిన ఎన్నికల్లో అల్లంపాటి వెంకటసుబ్బయ్య, మాదుర్లపల్లి బ్రహ్మయ్య గారలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

ఐరపోతే వరిగొండలో శ్రీనివాస మహల్ సోదరుడు సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి 8 తేది జరిగిన ఎన్నికలో నెగ్గాడు. 12 తేది దింతారెడ్డిపాలెంలో చేజర్ల సుబ్బారెడ్డి సర్పంచ్ అయ్యాడు. కొత్తపాలెంలో సరే దువ్వూరు చంద్రశేఖరరెడ్డి ఎన్నికైనాడు. జిల్లాలో ఇంకా 'స్టే'లుపొందివున్న పంచాయతీలు 12 దాకా వున్నాయి.

—మా. వి.

ఒంగోలు పంచాయతీ రాజకీయాలు

ఇద్దరు మంత్రుల ప్రతిష్టకు అగ్నిపరీక్షగా తయారైన రెండు సమితులు

ఈ రెండు సమితుల్లోనూ మన మామూలు వాతావరణంమాదిరిగానే సమితి ఎన్నికల వాతావరణంకూడా నిత్యవార్తలకు లోనా తుంటుంది. సమితులతాత్కాలబారోమీటర్ కొలతలలో అనుక్షణమార్పులను మోదిస్తూ రాజకీయ వీధులకు సందడిని ప్రసాదిస్తుంటుంది. ఇప్పుడీ పత్రిక పాఠకులరండేలోగా(ముఖ్యంగా పల్లెల పాఠకులు)సమితి రాజుల ఎన్నికలు అయిపోయి ఫలితాలు తెల్సిపోయి వుంటాయి.

ఒంగోలు సమితులకు సంబంధించి మంగళవారం నాటికి తెల్సిన సమాచారాన్ని బట్టి యీ సంచిక అచ్చు పేజీలో సమీక్ష నొకదాన్ని ఇచ్చివున్నాము. ఇప్పుడు అక్షరక్షణంలో మా ఒంగోలు విలేఖరినుండి అందిన సమాచారాన్నిబట్టిచూస్తే కొన్ని మార్పులు గోచరమవుతున్నాయి.

ముఖ్యంగా కొత్త ఒంగోలుజిల్లా ఇద్దరు మంత్రులకు సంబంధించి ప్రతిష్టాకరంగా తయారైన రెండు సమితులున్నాయి. వేటపాలెం, కొండపి సమితులు. ఈ రెండు సమితుల్లోనూ ఆ ఇద్దరు మంత్రులకు చుక్కెదురవకుండా అనే మాట సర్వత్రా వినబడుతున్నది. మంత్రుల ప్రతిష్ట ఇమిడివుంది కాబట్టి అక్షరక్షణం దాకా అల్లనే అన్వించవద్దుగాని ఈ రెండు సమితుల్లోనూ కడాన ఫలితాలు మాత్రం మంత్రివర్యులకు అనుకూలంగానే పరిణమించవచ్చుననే మాటకూడా విన్పించకపోవడంలేదు. మొత్తానికి యీ రెండు సమితుల్లోనూ హోరీ హోరాగా తయారై మంచి రసకందాయంలో పడింది.

మా విలేఖరి

వేటపాలెం సమితికి అధికార అభ్యర్థి శ్రీ కొండా రామస్వామిరెడ్డి, చిరు గెలుపు మంత్రి శ్రీ కొండా నారపరెడ్డిగారికి ప్రతిష్టతో కూడినది కాబట్టి మంత్రి నారపరెడ్డి, ఎమ్మెల్యేలు అక్కల కోటయ్య, నూతి వెంకటేశ్వర్లు గారలు ఈ సమితిని అప్పజేసుకోవడమ్మననేమాట నిన్న చివరకూ గట్టిగా వినబడుతుండింది. ఇందుకు చుట్టు నమ్మకమైన కొన్నిఅడ్డంకులను ప్రత్యర్థులు చూపుతున్నారనుకోండి. ఈ సమితి అధ్యక్షతకు అధికార అభ్యర్థితో పోటీ చేస్తున్న అభ్యర్థి శ్రీ మారెళ్ల అమ్మన్న. నిన్న చివరకూ అమ్మన్నగారికే చాలావరణం అనుకూలంగా వుండిందనే గట్టిగా అంటుండి

—కొరవ 4 వ పేజీలో

AWAIT
OPENING

★ ★ ★ ★

BOMBAY DYEING
MILLS SHOW ROOM

AN ORNAMENT TO
NELLORE TOWN.

21-7-70 తేది ప్రారంభం!

విజె ఎంటర్‌ప్రైజెస్

ట్రంకురోడ్డు – నెల్లూరు

(సెంట్రల్ క్రైమ్‌బ్రాంచి ప్రక్కన)

నాణ్యతకు, భద్రతకు, మన్నికకు

స్టీలు బీరువాలు, కుర్చీలు
కబోర్డ్స్ వగైరా అన్నిరకాల ఫర్నిచర్
లభ్యమగును

— తయారుచేయువారు —

విజయలక్ష్మి ఇండస్ట్రీస్,

ఇండస్ట్రియల్ ఎస్టేట్ – నెల్లూరు-3.

ఇల్లు అమ్మబడును

ట్రోంకాపేట, తీగెలవీధి, వార్డు నెం. 6/212 రు గల 14 అంకణముల మిద్దె కట్టడము, 100 అంకణముల ఖాళీ జాగాతో కలిపి అమ్మబడును. అయిందిటి కొళాయి, కరెంటు కలదు. బ్రోకర్లు లేరు. సమక్షమున బేరము. క్రయం రూ. 32,000 లు మైనిమమ్ ధర.

— వివరాలకు —

పి. వి. రమణారావు,
C/o ఎల్. శ్రీరాములు,
తీగెలవారివీధి - ట్రోంకాపేట,
నెల్లూరు.

హుజూర్నగర్ జిల్లా మున్సిఫ్‌కోర్టులో

E. P. 15 of 70 O. S. 83 of 67

తోట పానుమమ్మ —డిక్రీహోల్డరు.
దీకొండ మంగమ్మ —జడ్జిమెంట్ డెట్టర్.

పై ఇ. పి. లో ప్రతివాది తాలూకు ఈ క్రింద వివరింపబడిన షెడ్యూలు ఆస్తులను 21-8-70 తేది పగలు 11 గంటలనుండి పైకోర్టువారిచే పైకోర్టు ఆవరణంలో బహిరంగముగా వేలంవేయబడును.

— షెడ్యూలు —

1. నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ తా. మునగాల పరగణా అగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారుయిలాకా మాధవరంగ్రామపంచాయితీ లిమిట్సులోని డోరు నెం. 3-121 గల మిద్దెయిల్లు అది నిర్మింపబడిన 20 చ. గ. స్థలముతోసహా దీనికి హద్దులు: [తూ] దుర్గాడివు సత్యనారాయణ యిల్లు [ద] రేలం సోమయ్య ఖాళి [ప] వాడపల్లి వెంకన్న యిల్లు [ఉ] రాజవీధి.

2. డిటో జిల్లా, డిటో తాలూకా డిటో పరగణా, డిటో యిలాకా డిటో గ్రామ పంచాయతీల లిమిట్సులో డోర్ నెం. 3-119 గల ఖాళీస్థలము విస్తీర్ణం 40 చ. గ. దీనికి హద్దులు: [తూ] వాడపల్లి వెంకన్న యిల్లు [ద] తోట రంగనాథం పశువులదొడ్డి [ప] డిటో [ఉ] రాజవీధి.

—యం. యం. నరసింహారావు,
డి. హో. అడ్వకేటు.

ఏలూరు I అడిషనల్ మునసబ్ మేజిస్ట్రేటుకోర్టులో

Sc. 084/-4 F. P. 356/69

ప్రసాదంపాటి నారాయణ ...డి. హో.
పడమటి మోహనరావు -జె. డి.

ప్రతివాది తాలూకు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సబ్‌రిజిస్ట్రేషన్ ఏలూరు మున్సిపాలిటి 14 ఎలక్షన్‌వార్డు డోరునెం. 22-14-18 మరియు 22-14-11 గల అసెస్మెంటు నెం. 6306 గల స్థిరాస్తికి హద్దులు:

1వ ప్రతి [తూ] రోడ్డు. [ద] వుణ్యమూర్తుల కేశవ కృష్ణారావుగారిస్థలం. [ప] శ్రీ సి. ఆర్. ఆర్. కాలేజి తాలూకు బిల్డింగు. [ఉ] యీదిగువ రెండవప్రతి. ఈహద్దుల మధ్య చ. గ. 478 స్థలమున్నూ యిందులోని దాబాయింటిలోను జె.డి.ఆర్. కు గల అవిభక్తపు 1/6 వంతు ఆస్తిన్నీ.

2వ ప్రతి ఖాళీస్థలంతు హద్దులు [తూ] రోడ్డు. [ద] పై 1వ ప్రతి. [ప] ఖాళీస్థలం. [ఉ] సామర్తి మహాలక్ష్మమ్మ యిల్లు. యీహద్దుల మధ్యగల చ. గ. 289 ఖాళీస్థలములోని జె. డి. ఆర్. కుగల అవిభక్తపు 1/6 వంతువాటా.

పై కోర్టువారి ఎదుట పైడిక్రీవసూలుకు గాను 20-7-70 తేదీ ఉదయం 11 గంటలకు వేలంవేయబడును.

పి. వి. రామారావు,
డిక్రీహోల్డర్ అడ్వకేట్.

జమీన్‌రైతు

శ్రీ సాధారణ ఆషాఢ శుద్ధ శుక్రవారం 17-7-70

నగ్జలైట్ వుద్యమం

శ్రీకాకుళం నగ్జలైట్ వుద్యమ మహానాయకులైన శ్రీ వెంపటపు సత్యనారాయణ, శ్రీ ఆదిభట్ల కైలాసంలు హతులు కావడంతో, ఆ వుద్యమం నడుము విరిగినట్లు అధికారవర్గాలవారు చెప్తున్నారు. ఉద్యమం నడుము విరిగిందో లేదో కాని, ఆ అగ్రనాయకులను తుదముట్టించ గలగడమనేది, ఆంధ్రపోలీసులు గర్వించదగిన విషయమని మా అభిప్రాయం.

నగ్జలైట్ ఉద్యమం లోలోపల ఎన్నాళ్ల నుండి కుములుతుండినదో తెలియదుకాని, వ్యాపించడంలో మాత్రం దావానలంవలె రాష్ట్రమంతటా అలముకొన్నది. రాష్ట్ర ప్రజలను భీతావహులను చేసింది. ప్రజల ప్రాణ మానవిత్తాలకు భద్రత లేకుండా పోయింది. గ్రామాలలో నివసించడం, సేద్యంచేయడం, స్వేచ్ఛగాతిరగడం ఇక ఈ రాష్ట్రంలో సాధ్యం కాదేమోననిపించింది. ఈ వుపద్రవాన్ని బలహీనమైన మనప్రభుత్వాలు అదుపులో పెట్టగలవా అనే సందేహంకూడా కలిగింది. సందేహమేమిటి; ఆ నమ్మకం ఎవ్వరిలోనూ లేదు. కాని ఆ విధంగా సందేహించవలసిన అవసరము, నమ్మకుండవల్సిన అవసరము లేదని రుజువుచేశారు హోం మంత్రి శ్రీ వెంగళరావు.

ప్రభుత్వపరంగా జరిగే ప్రతిపనికి, కీర్తి అపకీర్తులు, సమష్టిగా ప్రభుత్వాని కంతటికి చెందవలసివుంటుంది. కాని ఈవిషయంలోమాత్రం శ్రీ వెంగళరావు వ్యక్తిగతంగా ప్రశంసలకు, అభినందనలకు పాత్రుడవుతాడు. నగ్జలైట్ల వుద్యమవుధృతాన్ని అడ్డగలిగిన కీర్తి ఆయనది. వీరి హత్యా దోపిడి కాండలను తుడిచిపెట్టగలమనే విశ్వాసాన్ని వెంగళరావుగారు మొదటినుండి ప్రకటిస్తున్నారు. ఆయన పెట్టిన గడువు దాటినా, చెప్పిన పని మాత్రం చేయగలిగాడు. నగ్జలైట్ వుద్యమం ముమ్మరంగావున్న సమయంలో శ్రీ వెంగళరావు శ్రీకాకుళం మన్యప్రాంతాలలో పర్యటించారు. ప్రజలను కలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పారు; వారిలో ఆత్మవిశ్వాసం కల్గించారు. రాష్ట్రంలో ఎక్కడ నక్జలైట్‌దాడి జరిగినా, అక్కడకంటాపోయి, ప్రజలకు తగినరక్షణ వుంటుందని నిర్భయం చెప్పివచ్చారు. వీటన్నిటికంటే, నక్జలైట్లసవాలు నెదుర్కోవడంలో తీవ్రమైనచర్యలవలంబించి, దానిని అదుపుకు తేగలిగారు. తెలంగాణాలో కమ్యూనిస్టుల హత్యలు- దోపిడ్లు జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకున్నారో, ఇప్పుడూ అంతకు మించిన చర్యలు తీసుకొన్నారు. అంత దుర్గ్గా, కఠినంగా వ్యవహరించకుంటే ఒక సంవత్సరంలో ఈ వుద్యమం అదుపులోని వచ్చేదికాదు. అందుకే హోం మంత్రి వెంగళరావును అభినందిస్తున్నాము. అదున్నేకాదు, ఇటీవలి నిర్బంధాలలో అత్యద్భుతమైన శక్తిసామర్థ్యాలు, ధైర్యసాహసాలు ప్రదర్శించిన పోలీస్ శాఖకూడా మిక్కిలి ప్రశంసార్హము.

నగ్జలైట్ వుద్యమం ఏ కొందరు నాయకుల మరణంతోనే నమసిపోతుందని చెప్పలేము. తాత్కాలికంగా అణగవచ్చు; కాని ఏనాటికైనా అది మరలా తలెత్తే ప్రమాదం లేకపోలేదు. అది తలెత్తకుండా వుండడానికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి ఆలోచించడంఅవసరం. ప్రజలప్రాణాలు నిలువునా తీస్తుంటే, ప్రజల ఆస్తిపాస్తులు విచక్షణారహితంగా దోపిడి చేస్తుంటే, ప్రజాస్వామ్య సూత్రాలనే సవాల్ చేసే విధంగా ప్రవర్తిస్తుంటే ఇది శాంతిభద్రతల సమస్యకాదని కేంద్ర ప్రభుత్వం వలె ఆంధ్ర ప్రభుత్వమూ చేతులుముడుచుకొని కూర్చునివుంటే, ఈ నాడు ఆంధ్రప్రదేశ్ కూడా పశ్చిమబెంగాల్ వలె అరాజకత్వాలతో మండుతుండేది. కేంద్ర ప్రభుత్వం నగ్జలైట్ల నెదుర్కొనడానికి ఏమిచర్యలు ఆలోచిస్తున్నదో, ఏ విధానాన్ని అనుసరించబోతున్నదో తెలియదు. ఆంధ్ర ప్రభుత్వం మాత్రం ఈ పాటికే కొన్ని చర్యలను తీసుకున్నది; అది ఇంకా కొనసాగించ గలదుకూడా.

ఏజన్సీ ప్రాంతాల్లో ఏజన్సీ ప్రజలు దోపిడికి గురికాకుండా అనేకచర్యలను ఆంధ్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇవి అవసరము, అత్యవసరము. ఈ చర్యలు ఏజన్సీ ప్రాంతంవరకు సరిపోవచ్చుకాని, రాష్ట్రమంతటి సంగతి? అమాయకులు, అజ్ఞానవంతులైన ఏజన్సీ ప్రజలను, నగ్జలైట్లు తమ రాజకీయ ప్రయోజనాలకోసం వుపయోగించుకున్నారేకాని, స్వతహాగా ఆ మన్య ప్రాంతీయులు నగ్జలైట్లుకాదు, కమ్యూనిస్టులూకాదు, ఏ ఇజ్మలవారూకాదు. ఆ వుద్యమంలో వుండేదంతా, హత్యలు దోపిళ్ళలో పాల్గొంటున్నదంతా విద్యాధికులైన సంపన్న కుటుంబాలకు చెందిన యువతీ యువకులు. చదువులు వదలి, సుఖాలువదలి భీరంపరా కష్టాలతో, బాధలతో, ఆఖరుకు ప్రాణత్యాగంతో కూడిన ఈ వుద్యమంలో కి ఆకర్షింపబడుటకు కారణమేమిటా అనేది లోతుగా పరిశీలించవలసిన విషయం. భూములులేని పేదలలో అసంతృప్తివుండవచ్చు; కేవలం చాలీచాలని జీతపురాళ్ల మీద ఆధారపడిన కార్మికులలో అసంతృప్తి వుండవచ్చు; రోజంతా శ్రమించినా సంసారం జరుగనివారిలో అసంతృప్తి వుండవచ్చు; కాని వీరిలో అసంతృప్తికి కారణమేమిటా అనేది తీవ్రంగా ఆలోచించవలసిన సమస్య.

భూ సంస్కరణలు అవసరమే; బంజరు భూముల పంపకం అవసరమే; కార్మిక రక్షణలు అవసరమే; జాతీయాలు అవసరమే. వీటిని ప్రభుత్వం కొద్దోగొప్పో చేస్తూనేవున్నది. ప్రణాళికలవల్ల ప్రజల జీవనస్థాయికూడా పెరిగింది. వస్త్రులు మాడడం తగ్గింది; పేలికలు కట్టుకుని తిరగడం తగ్గింది; చెట్లునీడన బ్రతకడం తగ్గింది; అనారోగ్యంతో చావడం తగ్గింది. తగ్గిందంటున్నామేకాని, పేద మధ్యతరగతి ఆర్థిక స్థితి సంతృప్తికరంగా వున్నదని చెప్పలేము. అయినా నగ్జలైట్ వుద్యమానికి సానుభూతి ఎందుకు లభిస్తున్నది? ఆ వుద్యమం ఎందుకు వ్యాపిస్తున్నది? దేశంలోని పరిస్థితి విద్యావంతులలో నిరాశ నిస్పృహలను కల్గించింది. ఈ ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా, న్యాయబద్ధంగా ఏ పనీ జరగదని, ఏ మార్పు రాదని, ఏ అక్రమాన్ని అన్యాయాన్ని ఎదుర్కోలేమని, ఏ న్యాయాన్ని చేకూర్చలేమనే అభిప్రాయం దృఢంగా నాటుకొనిపోయింది. అధికారరంగంలోనేకాదు, రాజకీయ రంగంలోకూడా దోపిడి మితిమీరిపోయింది. దానిని మామూలుమార్గంలో ఎదుర్కోలేమనే నమ్మకం బలమైపోయింది. ఇవన్నీ తెగింపుకు కారణభూతాలయినాయి. ఇవే నగ్జలైట్ వుద్యమం పట్ల విద్యావంతుల ఆకర్షణకు ప్రబలమైన కారణమని మా అభిప్రాయం. దేశంలో ఈ పరిస్థితి మారడానికి, విద్యావంతులు తదితరవర్గాలలోని అసంతృప్తి బాపడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకోదలుస్తున్నదో దానిమీద ఈ వుద్యమ పతనంకాని, విజృంభణకాని ఆధారపడివుంటుందని మా అభిప్రాయం.

నగ్జలైట్ల మావో భక్తిని, వారి నరహంతక కాండను, దోపిడి చర్యలను ప్రజలు గర్హిస్తున్నారు; పేదసాదకూడా శపిస్తున్నారు. వారు భూస్వాములు కాని, ధనస్వాములుకాని - ఎవరినైనా నిలువునా చంపడం, స్వేచ్ఛగా స్వతంత్రంగా బ్రతికే అవకాశం లేకుండా చేయడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ప్రజల రక్తం త్రాగే వారిని కాల్చిచంపితేమాత్రం కనికరించాల్సిన అవసరమేమిటని అభిప్రాయపడుతున్నారు. కాని నగ్జలైట్లు హత్య దోపిడికాండతో తప్ప, వారి వుద్దేశ్యంతో ఏకీభవించేవారు దేశంలో అసంఖ్యాకంగా వున్నారనే సంగతి విదిగా గమనించవలసివుంది. మావో భక్తి, మారణహోమం లేకుంటే నగ్జలైట్లు ప్రజాభిమానానికి పాత్రులయ్యేవారనికూడా అనిపిస్తుంది. పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకులుకూడా ఇటువంటి అభిప్రాయాలు కలిగివున్నారు. దేశంలోని నేటివాతావరణము ఎటువంటి అసాధారణ పరిస్థితులకు దారితీస్తున్నదో దీనినిబట్టి అర్థంచేసుకోవచ్చు. పేదవాడికికూడా న్యాయాన్ని కూర్చే సత్పరిపాలన, సామాన్యునికి సైతం విశ్వాసాన్ని కల్గించే ప్రజాస్వామ్యము అవసరము. అవే నగ్జలైట్లు చేపట్టిన హింసాకాండవంటి అరాజక చర్యలను నిరోధించగలుగుతాయి. ప్రభుత్వాలు కాంగ్రెసు తదితర ప్రజాస్వామ్య పార్టీలు ఈ సత్యాన్ని గుర్తించడమూ, పిచ్చి పిచ్చి చేష్టలు మానడమూ అవసరము.

ఈ వారం విశేషాలు

బంగ్లా బంద్

మొన్న 14 తేదిన బంగ్లా బంద్ మొత్తం మీద ప్రశాంతంగానే జరిగిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుల నాయకత్వాన ఆరుపార్టీల ఐక్యసంఘటన, లైటిస్టు కమ్యూనిస్టులతోకల్సిన మరో ఎనిమిది పార్టీల కూటమికల్సి వేర్వేరుగా రాష్ట్ర వ్యాపితంగా జరిపిన ఈ బెంగాల్ బంద్‌లో పెద్దగా చెప్పుకోతగిన అవాంఛనీయ సంఘటనలేవీ జరగనందుకు సంతోషించాల్సినట్టుగానే వుంది. ఒకరోజున కొంత బంద్, మరొకరోజున మరోబంద్ గాకుండా రెండూ వొకేరోజున జరగడంకూడా కాస్త మేలే అయింది.

మొన్న మంగళవారం యీ బంద్‌ల పేర బెంగాల్‌లో అంతా పౌరజీవితం స్తంభించిపోయింది. ట్రాములు, బస్సులు నిల్చిపోయాయి; పరిశ్రమలు, షాపులు బంద్ అయ్యాయి; స్కూళ్లు, మార్కెట్లు, బ్యాంకులు, ఇతర కార్యాలయాలు మూతబడ్డాయి; రైళ్లు, విమానసర్వీసులు ఆగిపోయాయి. 24 గంటలసేపు బెంగాల్ వీధుల్లో పౌరజీవితం నిల్చిపోయింది. అక్కడక్కడా పోలిస్ వాహనాలపై దుండగుల గుంపులు బాంబులు విసరడం, పోలీసులు కాల్పులు జరపడంతప్ప మరే దౌర్జన్యసంఘటనలు జరిగినట్లులేవు. ఉత్తర కలకత్తాలోని కార్ మెడికల్ కాలేజి హాస్టల్ నుండి పోలిస్‌పై బాంబులు పడడం, అందులోకి పోలీసులుదూరి 20 బాంబులుదాకా వశంచేసుకోవడం గమనార్హమైనఅంశం. బెంగాల్‌లో ఇప్పుడు పిస్టన్లు, లేకున్నా నాటుబాంబులు మాత్రం యథేచ్ఛగా దొరుకుతున్నట్లున్నాయి- కాలేజి, హైస్కూళ్ల విద్యార్థులకుకూడా.

ఈ బంద్ సందర్భంగా కేంద్రం వైపు నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్లే జరిగినట్లున్నాయి. పదివటాలాల సెంట్రల్ రిజర్వు పోలీసులు, మూడుపటాలాల సరిహద్దు భద్రతాదళాలు, తూర్పు సరిహద్దు రైఫిల్ దళాలు బెంగాల్‌కు దింపారు. వీటిగాక 65 వేల మంది రాష్ట్ర ప్రభుత్వపు పోలిస్ శాఖవారు వీధుల్లో గస్తీతిరిగారు. గవర్నరు ఈ మాత్రమైనా రాస్త ముందుజాగ్రత్తలే తీసుకున్నట్టున్నారు. ముందురోజు 240 మంది రౌడీ బాపతువార్ని అరెస్టుచేశారు. అందుకు ఆయన్ను అభినందించవల్సిందే పాపం!

సంతకూ బెంగాల్‌లో ఇంతపెద్ద బంద్ జరిపి విన్పించిన నినాదాలేమిటయ్యా అంటే మధ్యంతర ఎన్నికలు వెంటనే జరపాలని, భూసంస్కరణలు కావాలని, పోలీసుల నిర్బంధ పాలన అంతమొందించాలని ఇత్యాదియే. బంద్‌ల ద్వారాతప్ప మరోరకంగా వీటిని విన్పించేందుకు అవకాశం లేదా? బెంగాల్‌లో ఈ సంవత్సరం బంద్ జరగడం ఇది రెండోసారి; మార్చి 17 తేది అజయ్‌ముఖర్జీ రాజీనామా చేసినపుడు మార్క్సిస్టులు పెద్దయెత్తున బంద్ జరిపారు;

—కొరవ 8 వ పేజీలో

జనవాణి

వి. ర. సం. పై వ్యాఖ్యలు ఒక వివరణ

గతవారం 'జమీన్‌రైతు' సంచిక తొలి పుటలో మీ హైదరాబాదు విలేఖరి కథనం ఆధారంగా మీరు ప్రచురించిన వ్యాసంలో కొన్నిభాగాలు నాకు విస్మయం కలిగించాయి. ముఖ్యంగా, ఆ వ్యాసానికి పెట్టిన ఉపశీర్షిక 'మావోయిస్టు వి. ర. సం. తో సరసం', వ్యాసక్రమంలో "కైర్మణామో భావాలతో" మొదలయ్యే వాక్యం, విప్లవ రచయితల సంఘ అభిప్రాయాలకు న్యాయం చేకూర్చేవిగాలేవు.

విప్లవ రచయితల సంఘం రాజకీయ సంస్థకాదు, సాహిత్య సంస్థ మాత్రమే. అందులోని సభ్యులందరూ రచయితలే గాని రాజకీయవేత్తలో రాజకీయవాదులో కారు. పైగా, మార్క్సిజంపట్ల విశ్వాసంగల రచయితల గురించే మా ప్రణాళిక ప్రస్తావించింది. ఏ రాజకీయపక్షంతోటీ, ప్రత్యక్ష రాజకీయ కార్యాచరణతోటీ మా సంస్థకు ఎలాంటి ప్రమేయంకూడాలేదు. ప్రజా జీవితాన్ని సుభిక్షం చెయ్యడంకోసం దేశ రాజకీయ, ఆర్థిక జీవితాలు మూలాగ్గానికి మార్పుచెందవలసివున్నదని, అలాంటి మార్పుకు అనుకూలించే విధంగా సాహిత్య సృజన జరగవలెనని మేము స్పష్టం చేశాము. సాహిత్యంగాని, రాజకీయంగాని జాతిజీవితంలో అంతర్భాగాలే కనుక ఒకదాని ప్రభావం మరొకదానిమీద ప్రసరించక తప్పదు. అంతమాత్రాన రచయితలను రాజకీయవాదులనడం న్యాయంకాదు.

ఆ సంచికలో ఆ పుటలోనే నాఫోటో బ్లాక్ ముద్రించి నా పట్ల సౌహార్ద సద్భావాలను చూపెట్టినందుకు కృతజ్ఞతలు. అయితే

—కొరవ 8 వ పేజీలో

సేవానురక్తిగలవారి ధోరణి - అధికారానురక్తిగలవారి వైఖరి

దేశంలో గందరగోళం బాగా వ్యాపించింది. వివిధ రాష్ట్రాలు అనేక చిక్కుల్లో పడిపోయివున్నది. ఆ రాష్ట్రాలలో ప్రభుత్వాలువేరు, వాటిని శాసించే పార్టీలుకూడా సమానంగావేరు. ఎక్కడ కక్కడ బలవంతులైనవారు లేక బలంగా అల్లరిచేయగలవారు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు.

రెండవదావతుశక్తి బంగాళంలో అత్యధికంగా విజృంభించింది. దానిని అక్కడి గవర్నర్ అణచలేకున్నారని తెలిసినా, అరణ్ణి మరల్చారు. అందుమీదట ఆమేరన అప్రాంతాన అందరికీ ఎక్కువైనది. గవర్నరును మార్చవలసిందనే ఒత్తిడి అధికమైనది. ఈ పరిస్థితులలో ఆ మార్పు జరిగితే ఆశ్చర్యపడనవసరంలేదు.

ఐతే ఆ ప్రాంతంలోని దుష్టశక్తి ఇతర ప్రాంతాలకూ వ్యాపించి గొడవచేస్తున్నది. మనరాష్ట్రంలో సంగతి మనకుతెలిసిందే. బీహార్‌లో ఇదేవిధంగా గందరగోళంచేయ వలెననే సంకల్పంతో కొన్ని ప్రదేశాలలో కొందరు కార్యకర్తలకు నగ్జలైట్లు నోటీసిచ్చారు. ఆ కార్యకర్తలు సర్వోదయ నాయకులైన జయప్రకాశ్ ఆదేశానుసారం గ్రామనిర్మాణ కార్యక్రమాలలో మునిగివున్నారు. వీరికి నోటీసు అందినసంగతి తెలియగానే జయప్రకాశ్ ఆయాప్రదేశాలకు వరుగుళెత్తి వెళ్లి రంగంలో నిల్చినాడు.

అది తెలియగానే, ఆయన రక్షణకోసం మిలిటరీ, పోలీసుదళాలు తండోపతండాలుగా దిగినవి. వెంటనే జయప్రకాశ్ సర్కార్‌వారికొక సలాంపెట్టి "ఈ రక్షణ నాకువద్దు. నాకేమైనాజరిగితే నేనెవ్వరినీ నిందించను. నావని నన్ను చేయనివ్వండి. నేను వద్దన్నా మీరక్షకులు వస్తూవుంటే వారితో నేను సహకరించను"-అని తెలియచేసినాడు.

అది ధీరులైనవారి లక్షణం.

బీహార్‌లో క్షామం వచ్చినపుడు జయప్రకాశ్ చేసినసేవ ప్రపంచఖ్యాతి నార్జించింది. ఆయనే గనక రంగాన లేకుంటే ఏమయ్యేదో అనిపించింది.

వారం వార్త

అందుకనే మన జాతీయకవి గానం చేశారు:

దేశచరితము లేజరిల్లగ
దేశగర్వము దీప్తిచెందగ
దేశమరసిన ధీరపురుషుల
తెలిసిపాడర తమ్ముడా!

* * *

అది సేవానురక్తిగలవారి ధోరణి. ఇక అధికారానురక్తిగలవారి ధోరణులను పరికింతాం. ఇందులో ముఖ్యులు ఇద్దరు— ఒకరు కేంద్రాన, మరికొన్ని రాష్ట్రాలలో పదవులను అలంకరించి వున్నారు; మరికొన్ని రాష్ట్రాలలో వీరికి సహచరులున్నారు పదవులలో: మరొకరు కేంద్రంలో లేరుగాని కొన్నిరాష్ట్రాలలో తమవారిని పదవులలో కలిగివున్నారు.

ఉభయులు పాలించే రాష్ట్రాలలో అత్యంత అవమానకరమైన ఘోరదురంతాలు జరిగినవి. కమ్యూనల్ కారణాలు. ఒకర్నిజూచి ఒకరు 'నీకు సిగ్గులేదు నాకు ఎగ్గూలేదు' అని అనుకున్నారు కాబోలు, ఎవరేమన్నాగాని తుడిచివేసుకపోతున్నారు. పదవులను వదలరు. ఒకరి రాష్ట్రంలో రాజకీయ హత్యలు ఆరంభమైనవి. ఐనా చలనంలేదు. ఒక మంత్రి రాజీనామా యిచ్చాడు. మరీ మంచిది, భేదాభిప్రాయం గలవాడు పోవడమే మేలనుకున్నారు!

కేంద్రాన అధికారంలోవున్న పక్షానికి సాహసంగల మహిళ నాయకత్వం వహిస్తున్నది. మొదట తనను పదవిలోకితెచ్చిన కూటనీతి విశారదులను,తనను పవర్‌కోసం విరోధించిన పెద్ద ప్రత్యర్థితోసహా పార్టీలో నుంచి మొదలు తరిమింది. మంచి శాస్తి జరిగింది! పిమ్మట చీలివచ్చిన తన ముఠాలోని పెద్ద తలకాయలను ఇటూ అటూ మార్చివేసింది. క్రమేపీ వారిని ప్రభుత్వంలో నుంచి మాయంచేసినా దేశానికి నష్టంలేదు. వారికది స్వయంకృతాపరాధం అవుతుంది. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన యువతీ యువకుల శక్తియుక్తుల ప్రదర్శనకు అవకాశం కలిగినపుడు దాని పరిణామాన్ని మనం చర్చించవచ్చును. ఏమైనప్పటికీ మన ప్రధాని బూజుపట్టిన రాజకీయ రాయుళ్లతో రాజీలేని పోరాటమే సాగిస్తున్నది. తండ్రివలె జంకడంలేదు. సాహసాన్ని ప్రదర్శిస్తున్నది.

ఐతే ఎవరిమీద ఆధారపడి, ఏట్టి కార్యకర్తలపై, సంఘటనపై ఆధారపడి ఆమె ఈ పని చేస్తున్నది! తన పార్టీ ఆదర్శవాదమేమి? తన కార్యకర్తలెవరు? తన కార్యక్రమమేమి? రాష్ట్రాలలో తన ప్రభుత్వాలెటువంటివారి చేతులపై వున్నవి? ఒక నూత్న చైతన్యంతో వచ్చే పాంగు ఏది? శ్యాంకులు జాతీయమైన తరువాత తన అనుకూలంగా వచ్చిన సామాన్య ప్రజల వైఖరిని మన ప్రధాని రాజకీయంగా సొమ్ము చేసుకున్నదా? వడ్డీ నష్టమేగాక పెట్టుబడిలో తరుగులేదా- బ్యాంకర్ల భాషలో చెప్పవలెనంటే?

ఈ పరిస్థితిని ఆమె ఎట్లాసవరిస్తుంది? ఏ జనసంఘ్- ఆర్. ఎస్. ఎస్. సంస్థల మీద తాను కత్తిగట్టిందో ఆ సంస్థల సంఘటన అత్యద్భుతం. వారి వ్యవహారాన్ని రాజకీయంగా తన జాతీయ ప్రచారంతో ఓకానొకరనంటే, వారికిగల గ్రామతకంటె మించినది తనకవసరం! సంఘటన అమోఘమైనది లేకపోతే అట్టి గ్రామత రాదు.

ఇక ఈమె పార్టీకి విరోధులైన పాతకాంగ్రెస్‌వారున్నారు. వారికి తగాదా ఈమె పార్టీతోగాదు, ఈమెతోనే! ఈమె ప్రభుత్వం తలక్రిందులు కావడమే వారి రాజకీయాదర్శం. ఇతర కార్యక్రమాలలో ఇందిరకంటె ఎక్కువేగాని తక్కువగాదు. ప్రకటన కార్యక్రమాలలో ఎంతఎక్కువైనా ఏమినష్టం? ఒక అస్తి ప్రధానస్వత్వం కాకూడదనే అంశంలో, దూరదృష్టి లేక పప్పులో కాలువేశారు. అంతే. మిగిలిన అన్నిటిలో పోటాపోటీ బాగావున్నది. సరే ఇక ప్రస్తుతాంశానికి వత్తాం.

ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టడం ధర్మమని భావించి, ప్రకటించినపుడు, అందుకై కలిసివచ్చే శక్తులను కూడగట్టుకోవలెనని సంకల్పంకూడా కలగడం సహజమే. అట్లే కలిగింది. ఒక తీర్మానం జరిగింది. ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని కూలద్రోయడం అవసరమని భావించే పక్షాలు తక్షణం ఆ తీర్మానానికి బ్రహ్మాండమైన స్వాగతం పలికినవి. వెంటనే "అదుగో తోక- అదుగోపులి" అనే ధోరణిలో దాయాదులు ఆర్భాటం చేశారు.

ఆ దెబ్బకు భయపడి "అబ్బే! ఆ తీర్మానంలో ఇతరపార్టీలతో పొత్తు విషయం లేదండీ! నలుగురం ఉమ్మడిగా కొన్ని విషయాలలో ఏకీభవిస్తే, ఆ అంశాలపై కలిసి చర్చించవలెనని మాత్రమే మా తీర్మానపు సారాంశం" కోర్టులో ముద్దాయిలు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సిండికేట్ నాయకులు సమాధానాలు చెప్పుకుంటున్నారు. ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టడం ధర్మమా? అందుకు తోడ్పాటవసరమా? కాని పొత్తులు లేవా?

అనగా ఇందిరాగాంధి ఏ పార్టీలపై విరుచుకపడుతున్నదో - జనసంఘ్, స్వతంత్ర-వాటితో పొత్తు అని పక్కడానికి సిండికేట్ భయపడుతున్నది. ఇంత బెదురా? ఇందువలన, ఈ అంశంలో నైతిక విజయం ప్రధానికి సంప్రాప్తమైనదని అంటే అతిశయోక్తి అవుతుందా!

ఇంతకూ ఉభయులు దుష్టులే— దేశాన్ని దోచుకతినేవారే. దోపిడిలో భాగాలు కుదరక వేర్లు పడ్డారు. మళ్ళీ వీరిని కల్పవలెనని కొందరు దేశభక్తులు తాపత్రయపడుతున్నారు. ఆ పని మాత్రం దయచేసి చేయకండి, మీకు పుణ్యముంటుంది!

రెండు గుంపులలో దేశాభిమానులున్నారు, మంచివారున్నారు, సేవాపరులున్నారు. వారు బయటకువచ్చి అధికారవ్యామోహంతో, దోపిడికోసం దేశాన్ని అనర్థాల పాలుచేసే తమ నాయకత్వాలను విసర్జించి బయటపడితే ఆనందిస్తాము.

అది జరగనంతవరకు ఈ పాతకాంగ్రెస్ నాయకుల దురాగతాల ఫలితాలను దేశం అనుభవించక తప్పదు. తమ పదవులకోసం ఎవరెవరితోనైనా కలుస్తారు. వీరి సోషలిజం బూటకం. వీరి దేశభక్తి ఏనాడో కరిగింది. వీరి స్థిరత్వ ప్రేమ ప్రభుత్వ స్థిరత్వంకోసంకాదు, తమకంటే ప్రయోజనాల స్థిరత్వాలకోసం.


అధికారం చేపట్టడం లేక చేపట్టవలెనని

—కొరవ 7 వ పేజీలో

ఐ. ఆర్. 20-

* నాలుగు నెలల లోపలేవస్తుంది-
* ఫిబ్రవరి సీజనులోనే మూడు పుట్లు పండింది!
* సన్నగా, నాజూకుగా వుంటుంది

ఐ. ఆర్. 8 మీద రైతులకు వ్యామోహం తగ్గిపోయింది. మెట్టతాలూకాల్లో చెరువుల క్రింద తప్ప, డెల్టాప్రాంతంలో అది గిట్టుబాటు కావడంలేదు. పెట్టుబడి ఎక్కువ, ధర తక్కువ. డెల్టాలో ఐ. ఆర్. 8 నాలుగుపుట్లు ఐదుపుట్లు పండడంలేదు. విశేషమైన శ్రద్ధజూపి, విపరీతంగా ఖర్చు పెడితే నాలుగుపుట్లు పండవచ్చు. నెల్లూరుజిల్లాలోనేకాదు, కృష్ణ గోదావరి వగైరా జిల్లాల్లో కూడా ఐ. ఆర్. 8 పట్ల రైతులకు మోజు లేదని, దాని సాగు ఈ



సంవత్సరం పూర్తిగా తగ్గిపోయిందని మొన్న వచ్చిన ఒక సమీక్షలో పేర్కొనబడింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకూడా రావడంలేదు. ఫుడ్ కార్పొరేషను వాళ్లు కొనడంలేదు. ఇక పండించడం ఎందుకు? ప్రభుత్వ విధానం ఈ విధంగానేవుంటే వ్యవసాయ విప్లవం గాలికి ఎగిరిపోతుంది; ఆహార పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది.

మనం ఐ. ఆర్. 8 ను వేయడం మానివేస్తుంటే, మద్రాసువాళ్లు దాని సాగు విస్తరణకు ప్రత్యేకకృషి చేస్తున్నారు. మనం ఐ. ఆర్. 8 ను చేపట్టినపుడు వాళ్ళు అంత వుత్సాహం చూపలేదు; మనం నిరుత్సాహంలో పడిపోయేటప్పటికి వాళ్ళకు వుత్సాహం వచ్చింది. మద్రాసు ప్రభుత్వం ఐ. ఆర్. 8 ను చాల ఎక్కువగా ప్రోత్సహిస్తున్నది- ప్రచారంలోకాదు, అన్నివిధాల కూడా! మనది బియ్యపురాష్ట్రం కాబట్టి, మన ప్రభుత్వానికి ఐ. ఆర్. 8. వంటి రకాలమీద అంత శ్రద్ధలేదు. వ్యవసాయ శాఖ అనేది ఒకటున్నది కాబట్టి, ప్రచారం మాత్రం సాగిస్తుంది!

ఏమైనా మనకు- ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు- ముతకరకాలు వుపయోగంలేదు. నాణ్యంగావుండాలి; ఎక్కువపండాలి. అటువంటి రకాలైతేనే రైతు చేపట్టగలుగుతాడు, అవైతేనే అమ్ముడుపోతాయి; రైతు కష్టానికి ఫలితం దక్కుతుంది. నెల్లూరు జిల్లాలో ఇప్పుడు మొలగొలుకు బియ్యంతప్ప ఇతర రకాలు తినేవాళ్లు కనపడడంలేదు. కనపడేదేంది, తినడంలేదు. అనుభవజ్ఞుడైన ఒక మిల్లరు అన్నాడు- మొలగొలుకుకు కేసర్లకుమధ్య ధరలో పుట్టికి రూ 200 లు తేడావుండడం తన సుదీర్ఘ అనుభవంలో చూడలేదన్నాడు. ఎక్కువగా 70 రూపాయలు తేడా వుండేదన్నాడు. ఇప్పుడు రూ 200 లు తేడావుంది. బియ్యంకూడా 72 కిలోల బస్తాకు దాదాపు ఇరవై రూపాయలు తేడావుంది. దీనినిబట్టి తెలుస్తుంది- తగ్గురకాలకు, ముతకరకాలకు సామాన్య ప్రజలుకూడా ఎంత విముఖంగా వుండేది.

అందువల్ల మన రిసర్చిస్టేషన్లు తక్కువరోజుల్లో ఎక్కువ పండే నాజూకు వరి రకాలను తయారు చేయవలసివుంటుంది. నేడు అది అవసరం; అత్యవసరం. నెల్లూరు రిసర్చిస్టేషనులో మొలగొలుకును అధిక దిగుబడినిచ్చే మరొకరకంతో సంకరం చేసి, కొత్తరకాన్ని సృష్టించారని తెలిసింది. అది ఇంకా ప్రయోగ దశలోనే వున్నట్లుంది. వీటు 'జనరేషన్లు' కానిదే రైతులకు విడుదలచేయరట. దానిగుణాలు, ఫలితాలనుగూర్చి సేకరించిన తర్వాత తెలియ

—కొరవ 6 వ పేజీలో

రేడియో హౌసు
14/402: ముత్తరాజు గోపాల రావువీధి. నెల్లూరు.
(క్రొత్తహాలు ఎదురువీధిలో)
యావన్మందిని, పై అడ్రసు మార్పును గమనించమని ప్రార్థిస్తున్నాము. అనుభవము, నైపుణ్యము యోగ్యతగల (qualified) నిపుణులతో సరికొత్త పరికరములతో మీ రేడియోలను అల్పవ్యవధిలోనే రిపేరుచేసి ఇవ్వబడును.

FOR SALE
JAWA 0 5 MOTOR CYCLE
in good condition.
Please contact:
Zamin Ryot - Nellore

రాజాం డి॥ ము॥ కోర్టులో

O. S. 76 of 70 I. A. 170 of 70

వేజెటి వరహానరసింహ శాస్త్రి వగైరా —వాదులు.

బంకుపల్లి జగన్నాథం —ప్రతివాది.

వాదులుపేర ప్రతివాది 5-4-67తేదిన రూ. 4500 లకు వ్రాయించి యిచ్చిన ప్రోనోటు బాబాకు అసలు వృద్ధులురాబట్టే నిమిత్తం వాదులు పయినెంబరు దావాను ప్రథమ జప్తుపిటీషను దాఖలుచేసినారు. సదరు దావాలోను 1-ఎ లోను ప్రతివాదికి ఆక్షేపణలున్నయెడల పైకోర్టులో వాయిదా 27-7-70 తేదిన పగలు 11 గంటలకు హాజరయి మనవి చేసుకోవలెను. లేని యెడలయుక్తపార్టీ వుత్తర్వులు పొందడమగును.

—కె. వీరపునాయుడు, అడ్వకేటు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. నెం. 6/65

పెద్దారెడ్డి వెంకురెడ్డి - తండ్రి రామిరెడ్డి, రేబాల, కోవూరు తా. —ఇన్సాల్వెంటు

పై నెంబరులోని యిన్సాల్వెంటు బాబాకు ఈ క్రింద వివరించిన ఆస్తులను నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టువద్ద 27-7-70 తేది మధ్యాహ్నం 2 గంటల మొదలుకొని బహిరంగముగా యేలము వేయబడును. కావున పాటదారులు హాజరై పాట పాడుకొనవచ్చును. పాట షరతులు యేలము సంబంధనలు ఈ ఆఫీసు పని వేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

రాపూరు తా., తోడేరు గ్రామములో ఇన్సాల్వెంటు బాబాకు:

పట్టా నెం- 93

కోరు మెట్ట

సర్వే నెం. 28-4	ఎకరు	- 0-83
31-2	ఎకరు	- 0-34
28-4	వి రు	- 1-07

కోరు మాగాణి:

సర్వే నెం. 31-1	వి రు	- 0-23

కుల్లు య. 2-47 లు

—సి. సత్యనారాయణమూర్తి,
అఫిషియల్ రిసీవరు.

పసిరికలు- -కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

అనకాపల్లి డి॥ ము॥ కోర్టులో

O S 235 of 67 I A. 647 of 68

మొల్లి సత్యనారాయణ —వాది.

మొల్లి సత్యం —ప్రతివాది.

ఈ దిగువ వుదహరించిన షెడ్యూలు దాఖలాస్తి వేలంవేయునిమిత్తం 11-8-70 తేదీ వాయిదావేసినది. కావున పాడుకొన దలచినవారు పైతేదీన పైకోర్టులో వుదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు బహిరంగముగా వేలం జరుగును. గాన పాటదారులు ఆ దినమున ఆస్తి తాలూకు పూర్తి వివరములు తెలుసుకొనుటకు వాదిప్లీడరుగారి ఆఫీసులో వచ్చి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు: విశాఖపట్నంజిల్లా అనకాపల్లి తాలూకా కశింకోట గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవములో యున్నటువంటి తాటిసారుల దిబ్బైయుంటికి హద్దులు: [తూ] గవరవాళ్లు ఇల్లు [ద] సుయ్యి [ప] మొల్లి మునిలియ్యల [ఉ] డిటో [తూ-ప] 5 1/2 గజములు, [ఉ-ద] 5 గజములు. వాది విలువ రూ. 100 లు. కోర్టువారి విలువ రూ. 500 లు.

—ఎ. లక్ష్మణరావు, అడ్వకేటు.

కర్నూలు ప్రి॥డి॥ము॥ కోర్టులో

E. P. 123 of 68 O S 79 of 66

పి. పాండురంగారెడ్డి—వాది (డి. హో.)

ఎం.లక్ష్మీకాంతరెడ్డి—రెస్పాండెంటు(జె.డి).

పైకేసులోని జె. డి. తాలూకు షెడ్యూలులో దాఖలాచేసిన స్థిరాస్తులు పైకోర్టులో 26-8-70 తేదీన వుదయం 11 గంటల నుండి సాయంకాలం 5 గంటలవరకు లేక కోర్టువారికి తీరికగలసమయములో దావా బాకీకిగాను వేలంకానున్నది. కావలసినవారు వచ్చి సవాలుచేయవచ్చును. వేలంషరతులు వాదివకీలుద్వారాగాని, పైకోర్టు హెడ్ గుమాస్తాగారిద్వారాగాని తెల్సుకొనవలెను.

— షెడ్యూలు —

కర్నూలుజిల్లా, కర్నూలు తాలూకా, కొడుమూరు సబ్ డివిజనులోచేరిన ముడుమల గుర్తి గ్రామంనకుచెందిన ఆస్తివివరములు.

3, 6, 7 ఐటములు షెడ్యూలు:

3. సర్వే నెం. 163/1, యు 19-89 సెంట్లలో 1/4 భాగము రాసిన 3-05, 3-25 పై వాసరివాసిలోల వాదిమదింపు రు. 500 లు ప్రతివాది మదింపు రూ. 5000.

6. సర్వే నెం. 138/3 రు యు 3-61 ట్లు ఇందులో 1/2 రాసిన యు 1-80 ట్లు లేక 0-72 హె. వాదిమదింపు రూ. 300, ప్రతివాదిమదింపు రూ. 2000 లు.

7. సర్వే నెం. 140/3 యు 3-00, 1/2 రాసిన యు 1-50 ట్లు లేక 0-60 హె. బావితోట వాదిమదింపు రూ. 400. ప్రతివాదిమదింపు రూ. 2500 లు.

—ఎ. అహమ్మద్, అడ్వకేటు.

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

Kg Sc. 176 of 67 E P 26 of 69

రాపూరి నరసింహారావు —డి. హో.

సుర్తినేని శ్రీరాములు —జె. డి.

ఈ ప్రతివాది తాలూకు ఈ దిగువ షెడ్యూలుపాలిలా స్థిరాస్తి పైకోర్టువారిచే 27-7-70 తేది పగలు 10 గంటల లగాయతువేలంవేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు డి. డి. యిలాకా వుదయగిరి సబ్ డి. లో చేరిన వేంపాడు గ్రామములో ప్రతివాదికి హక్కుఅనుభవముగల స్థిరాస్తి వివరం: పట్టా నెం. 225, సర్వే నెం. 127-3, విస్తీర్ణము యు 5—00 మాగాణిలో 0-80 ట్లకు హద్దులు: [తూ] సుర్తినేని పొట్టిపీరయ్య భూమి, [ద] ప్రతివాదితమ్ముడు శ్రీరాములు భూమి [ప] చెన్నుబోయిన నాగయ్య వగైరాల భూమి [ఉ] బొగ్గరం పెద్దన్న వగైరాల భూమి. అమితా కిమ్మతు రు. 1200 లు.

—ఎ. చెంచయ్యచౌదరి, వాది అడ్వకేటు.

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

శ్రీ చెంచురామానాయుడు

మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు ఈ రోజు (17 తేది) స్వగ్రామం చింతలపాళెం చేరుతున్నారు. రేపు సమితి ఎన్నికలలో పాల్గొని, తిరుగా హైదరాబాదు పోతారట. మేలో గుండెపోటు వచ్చినతర్వాత నాయుడుగారు స్వస్థానం రావడం ఇదే.

విందులు

ఒకవైపు సమితి పోరాటాలతో జిల్లా గందరగోళంగా వుంటే; నెల్లూరు మాత్రం అభినందన విందులతో ఆ గాలి తగులనట్లే వుంది. విచిత్రమేమిటంటే, ప్రొద్దస్తమానం ఎలక్షన్ త్రిప్పటలో సతమతమయ్యే నాయకులు, విందులకుమాత్రం 'ఫ్రెష్' గా తయారవుతున్నారు!

కొత్త ఎం. ఎల్. సి. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారికి ఎడతెగకుండా విందులు జరుగుతున్నాయి. అంతర్రాష్ట్ర కంట్రాక్టరు, అరలులేని హృదయం కలవాడు అయిన శ్రీ ఆల్తూరి రామరెడ్డి 6 తేది రామమూర్తి నగర్‌లోని తన గృహంలో విందు చేశారు. 'బిగ్స్' అంతా వచ్చారు. ఎవరికి విందైనా, ఏమి కార్యక్రమమైనా శ్రీ రామరెడ్డిగారు శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారికి గురుపూజ చేస్తుంటారు. ప్రధాన అతిధి అయిన శ్రీ రామచంద్రారెడ్డితోబాటు లక్ష్మినరసారెడ్డి- మంత్రి సంజీవరెడ్డిగార్లను కూడా మల్లెహారాలతో సత్కరించారు శ్రీ రామరెడ్డి.

శ్రీ వేణుంబాక వీరరాఘవరెడ్డిగారు అప్పుడప్పుడు అందరినీ తాళ్లపూడికి రప్పిస్తుంటాడు. ఆయనా శ్రీ రామచంద్రారెడ్డికి 8 తేది విందుచేశాడు; మంచి జిలేబి తినిపించాడు!

శ్రీ జొన్నలగడ్డ నరసింహారావును రామచంద్రారెడ్డిగారి 'శెక్షనెంట్' అని చెప్పవచ్చు. నరసింహారావుగారు తన ఎం. ఎల్. సి. కి 12 తేది రాత్రి ఇందుకూరు పేటలో విందుచేశారు.

ఇవన్నికూడా వుపన్యాసాలేమీ లేని విందులు.

. . .

ఒక పోలీస్ అధికారికి వీడ్కోలు విందు అనేది అరుదైన విషయం. లాంఛనంగా ఇచ్చే విందులుండవచ్చుకాని ప్రేమగౌరవాలతో యిచ్చేవి ఎక్కడో, ఏందో! పిటిషన్లు, పిర్యాదులు, బదలీచేయమనే ఒత్తిడులతో అధికార్లు మారిపోవడం చూస్తుంటాము కాని; పోతున్నందుకు విచారిస్తూ విందులు సత్కారాలతో వీడ్కోలివ్వడం విశేషమైన విషయంగా వుంటుంది. ఎస్. పి. శ్రీ విజయరామరావుకు వారంరోజుల నుండి బ్రేక్‌ఫాస్టు మొదలు డిన్నరువరకు విడుదలలేదు. అధికారిగా వృత్తన్యాన్ని, వ్యక్తిగా స్నేహ సౌజన్యాలను ప్రదర్శించిన వ్యక్తి. అందువల్లనే ఇంతటి గౌరవం. బదలీకి ముందు విందులకు పోయేవాడుకాదు; మార్పు తర్వాత ఆ నియమాన్ని సడలించుకున్నట్లున్నారు.

శాసనసభ్యుడు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి రామన్నపాలెంలో శ్రీ విజయరామారావుకు విందుచేశారు. శాకాహారం. ఆర్. డి. ఆర్. ప్రభృతులంతా హాజరయ్యారు.

బుధవారంరోజు 'జమీన్ రైతు' ఒక చిన్న 'లంచ్' ఇచ్చింది. విజయరామారావు అంటే అందరికీ ఎస్. పి. గానే గౌరవం; జమీన్‌రైతోద్యమంలో సర్వస్వం త్యాగం చేసిన కటకనేని కళ్యాణరావుగారి పౌత్రుడుగాకూడా 'జమీన్‌రైతు' కు ప్రేమ. ఈ సందర్భంలో 'జమీన్‌రైతు' నిర్వాహకుడు శ్రీ పార్థసారథి విజయరామారావుకు ఒక విలువైనబహుమానం ఇచ్చారు. జవహర్లాల్ నెహ్రూ 1931 లో స్వర్గీయ కళ్యాణరావుకు వ్రాసినవుత్తరం అది. జమీన్‌రైతోద్యమాన్ని బలపరుస్తూ, 144 సెక్షన్‌ను ధిక్కరించవలసిందిగా సలహాయిచ్చారు పండిట్జీ, ఆ ఉత్తరంలో.

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు 15 రాత్రి విందుచేశారు. మంత్రి సంజీవరెడ్డి, చేర్మన్ ఎన్. సి. ప్రభృతులంతా హాజరయ్యారు.

. . .

బందరుకు బదలీయైన వ్యవసాయశాఖ పాపులర్ డిప్టీ డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజుగారికి నెల్లూరు ఎరువుల- తెగుళ్ళమందుల వ్యాపారులు బుధవారం రాత్రి అన్నదాన సమాజంలో విందుచేసి, వీడ్కోలు సన్మానం జరిపారు. రైతుకు కావలసిన పరికరాలకు నెల్లూరులో ప్రత్యేకంగా డిపో పెట్టిన మొదటివ్యక్తి రైతు డిపో రమణయ్య వుపన్యసించాడు.

శ్రీ ఇస్కా చెంచయ్య కాలధర్మం

సంఘ సంస్కరణ ప్రియుడు, దేశభక్తుడు, నిరాడంబరజీవి శ్రీ ఇస్కా చెంచయ్య తన 84వ ఏట, మహబూబ్‌నగర్‌లో తన ఏకైక పుత్రుడు శ్రీ వసంతకుమార్ ఇంట 9తేది రాత్రి హఠాత్తుగా మరణించాడు. శ్రీ చెంచయ్య పదవులను ఆశించినవాడుకాదు; సేవమీద ప్రతికినవాడుకాదు; ఆరోజుల్లోనే సంస్కరణ వివాహం చేసుకుని, సైలెంటుగా కుటుంబాన్ని నిర్వహించుకుంటూ, అప్రకటితంగా సంఘసేవ చేసుకుంటూ, గంభీరంగా జీవితాన్నిగడిపినవాడు. చెంచయ్యగారి సంస్కరణ పరులకు చెప్పేదికాదు - తానే ఆచరించి మార్గదర్శకుడైనాడు. చెంచయ్య తాను ఖద్దరు ధరించడం కాదు, కుటుంబమంతా ఖద్దరు ధారులే. చెంచయ్య మరణంతో నెల్లూరు ఒక ఉత్తమ సంఘ సంస్కర్తను, సంఘసేవకుణ్ణి, దేశభక్తుని కోల్పోయింది.

తండ్రిని కోల్పోయిన శ్రీ వసంత కుమార్‌కు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. వసంత కుమార్ మహబూబ్‌నగర్ ప్రభుత్వ విద్యాకళాశాలలో సాంఘిక శాస్త్రోపన్యాసకుడుగా వున్నాడు.

జగదేవిపేట చావు

నెల్లూరుతాలూకా జగదేవిపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణమ నాయుడు 4 తేది రాత్రి అకస్మాత్తుగా మరణించాడు. ఆయన చావు పట్ల అనుమానాలు వ్యక్తం చేయబడిన కారణంగా, 14 తేది, అంటే 10 రోజుల తర్వాత, తాసిల్దారు-ఇందుకూరుపేట మెడికల్ ఆఫీసరు వగైరాల సమక్షంలో అతని శవాన్ని బయటకుతీశారు. కొన్నిభాగాలు రసాయనిక పరీక్షకు పంపబడినట్లు తెలుస్తున్నది.

రామకృష్ణమనాయుడుకి ఆహారంలో విషప్రయోగం చేయబడిందని, ఇంట్లోవాళ్ళే చంపేశారని ఒక పెద్ద పుకారు. నాయుడు వయస్సు 70 కి పైబడి వుంటుంది; ధృఢకాయుడు.

రోటరీ ఆర్ఫనేజి

నెల్లూరు రోటరీక్లబ్ వాళ్లకు మంచి ఆలోచన వచ్చింది- అర్ఫనేజి ఒకటి నడపాలని. కలెక్టరుగారి వద్దకుపోవడం, వారు స్థలం వాగ్దానం చేయడం కూడా జరిగిందట. మంచికార్యం; వదలిపెట్టవద్దని విజ్ఞప్తి.



నాయుడుపేట లెవల్‌క్రాసింగు అంటే దేశమంతా పేరు. ఒక్కొసారి అర్థరోజు కూడా రాకపోకలను బంద్‌చేస్తుండిన గేటు ఇది. అబాధలేకుండా, ఇప్పుడు 6 1/2 లక్షలతో ఓవర్ బ్రిడ్జి నిర్మించి, అప్రోచ్‌రోడ్లువేసి, మొన్న 4-వ తేది రహదార్ల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుచేత ప్రారంభోత్సవం జరిపించింది నెల్లూరు అర్ అండ్ బి శాఖ. చిత్రంలో మంత్రితోపాటు గూడూరు శాసనసభ్యుడు వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారుకూడా వున్నారు.

"విజయనగర్"

నెల్లూరులో ఒక విజయనగరం వెలసింది. నెల్లూరులోని పోలీసుశాఖోద్యోగులందరికి- దాదాపు 180 మందికి- దర్గామిట్టలో ఇండ్లస్థలాలివ్వబడినాయి. ఎస్.పి. విజయరామారావుగారి కృషి అది. వారి కృషికి జ్ఞాపకార్థంగా ఆ ప్రదేశానికి 'విజయనగర్' అని పేరుపెట్టుకొని, మొన్న మంగళవారం వుదయం వారి చేతనే ప్రారంభోత్సవం జరిపించుకున్నారు. ఆర్. డి. ఓ. శ్రీ పాండురంగం అధ్యక్షత వహించిన ఆ సభలో; సంక్షేమ నిధినుండి సహాయం పొందడంద్వారాను, ప్రభుత్వం నుండి ఋణం తీసుకోవడం ద్వారాను ఇండ్లు కట్టుకొని, వృద్ధికి రావలసిందిగా శ్రీ విజయ రామారావు సలహా యిచ్చారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	600-00
దొంగనంబర్లు	,,	500-00
కేసర్లు, ఐ. ఆర్. 8	,,	400-00
మొలగొలుకు బియ్యం 74 కి.		85-50
దొంగనంబరు బియ్యం	,,	74-00
కేసరి బియ్యం	,,	58-00
సజ్జలు	పుట్టి	565-00
దేశ జొన్నలు	,,	640-00
హైబ్రిడ్ జొన్నలు	,,	580-00
రాగులు	,,	520-00
నువ్వులు	,,	1600-00
ఉలవలు	తూము 1 కి	35-00
పిల్లిపెసలు	,,	84-00
పచ్చపెసలు	,,	54-00
నల్లపెసలు	,,	62-00
మినుములు	,,	70-00
మిరపకాయలు	మణుగు	49-00
పసుపు	పుట్టి	500-00
వేరుశనగకాయలు	10 కి.	16-00

స్టేలు నిరాకరణ

(మొదటిపేజీకొరవ)

అందువల్ల ఈ సమితులు చెల్లవనేది మరో అంశంగా వున్నట్లుంది. పూర్తి వివరాలు తెలియలేదు.

మొత్తానికి హైకోర్టు స్టే ఇవ్వలేదు కాబట్టి, రేపు ఎన్నికలు యధావిధిగా జరిగిపోతాయి. జిల్లాలోఎన్నికలుజరగకుండా నిల్చివున్న పంచాయితీలు 12 మాత్రమే! బలం లేని పార్టీలుతప్ప కోర్టుకుపోవు. దీనినిబట్టి పైబాలను సమితులు ఫలితాలను మనం వూహించుకోవచ్చు. —మా. వి.

ఒంగోలు పంచాయతీ రాజకీయాలు

(మొదటిపేజీ కొరవ)

నారు. మార్పురావడానికి 24 గంటలు చాలుకదా!

కొండా రామస్వామిరెడ్డిగారి గ్రూపుకు సంబంధించిన ఆరుగురు సర్పంచులను ఎదుటిగ్రూపు ఎత్తుకపోయారని, అందులో ముగ్గురు తప్పించుకొని వచ్చారని పోలవార్త. ఆ అభ్యర్థుల్ని తీసుకపోయిన వారును పోలీస్ 'సీజ్' చేసిందనికూడా మరోవార్త.

పోతే కొండపి సమితివుంది. మంత్రి శ్రీ చెంచురామా నాయుడుగారికి ప్రతిష్ఠకు అగ్నిపరీక్షగా పరిణమించింది. ఇక్కడ కూడా పరిస్థితి మంత్రిగారికి దుక్కెదురు కావచ్చుననేమాట రెండురోజులక్రితంవరకు ప్రబలంగా వినపడుతుండింది. అయితే గడచిన రెండురోజుల్లో గాలివాటం కాస్త మారింది. దివి వాళ్ళకు అనుకూలంగా వుండిన పరిస్థితి ఇప్పుడు నాయుడుగారికి చాలామటుకు అనుకూలమైందని అంటున్నారు. ఏమి అనుకూలమో ఏమో ఆఖరు క్షణందాకా సస్పెన్సును ఇనుమడింపచేస్తున్న సమితుల్లో ఇదొకటి!

కావలి సమితిలో తాతాపరిణామం- యీసారి చిరికాల రమణారెడ్డిగారే సమితి రాజు అవుతారని, ఆయన అభ్యర్థిగా కుంతకాలం రంగంలో వుండిన చెంచయ్యగారు మానుకొంటారని రెండురోజులక్రితం నుండీ వినబడుతున్నది. అభ్యర్థి ఎవరైనా ప్రత్యర్థులకు విజయావకాశాలు హెచ్చుగా లేవంటున్నారు.

సంతమాగులూరులో వీరయ్యకు చుక్కెదురైందని అనుకొంటుండినది ఇప్పుడు పరిస్థితి అనుకూలమైందని తెలుస్తున్నది. కొరిశపాడులో మారెడ్డి రామచంద్రారెడ్డిగారి విజయంతథ్యం అనేమాట వినబడుతున్నది. సిండికేట్‌కు, స్వతంత్ర పార్టీకి రాజీకుదరక పరిస్థితి విషమించిన తర్వాతనే రామినేని భలపనిరావు అభ్యర్థి అయ్యాడని, విజయావకాశాలు తక్కువనీ అంటున్నారు.

ఇల్లు అమ్మబడును

షుమారు 41 అంకణముల కాళీ స్థలములో కట్టబడిన 13 అంకణముల దాబా; కొళాయి; బావి వసతులు కలిగినవి.

శాంతి హోటలు వద్దనుండు వరదమరవీధిలో అమ్మబడు యిల్లు.

ముప్పిరాల ఆదిశేషయ్య,

247, బృందావనం - నెల్లూరు.

సమితి జాతకాలు : తుదిరూపం

ఈ సందర్భంలో, సమితి ఎన్నిక ఫలితాలే పాఠకులకు ముందుగా అందుతాయేమో! రేపు ఎన్నిక పెట్టుకొని ఈ రోజు పత్రికలో సమితి జాతకాలను గూర్చి వ్రాయడం వింతగేమోననిపిస్తుంది. అయినా మామూలుగా చేసేపని చేసేతీరాల కాబట్టి ఒకసారి సమీక్షించుకుందాం—

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి అనుకున్నట్టే కావలి సమితిని ఎన్నుకున్నారు. అది వివాదాస్పదమైంది. రామచంద్రారెడ్డిగారు నెల్లూరులోనే ఓటరయివుంటే వివాదమే లేదు; ఆయనకు జిల్లాలో ఏ సమితినైనా ఎన్నుకునే స్వేచ్ఛ వుండేది. కాని ఆయన ఇందుకూరుపేట పంచాయితీలో కూడా ఓటరు. ఏ పంచాయితీలో ఓటరో, ఆ సమితిలో మాత్రం సభ్యుడయ్యే అర్హత వుంటుంది. అందువల్లే రామచంద్రారెడ్డిగారు కావలిని ఎన్నుకోవడానికి అభ్యంతరిస్తూ కలెక్టరుకు పిటిషన్ పెట్టడం జరిగింది. కలెక్టరుగారు తన తీర్పు నిచ్చారో లేదో కాని; ఆయన అభిప్రాయం మాత్రం రామచంద్రారెడ్డిగారు ఇందుకూరుపేట సమితిలో సభ్యుడు కావడమే సముచితమని. కలెక్టరుగారి అభిప్రాయం తెలిసో, లేక ఇంకా పున్నతాధివర్గంనుండి అనుమతి పొందాలనో, రామచంద్రారెడ్డిగారు పంచాయితీరాజ్ కమీషనరును అడిగారట. తాను నెల్లూరులోనే ఓటరుగా వుండదలుస్తున్నాననీ; ఇందుకూరుపేట ఓటును రద్దుచేసి, నెల్లూరును భాయించేసి, తన కావలి ఆప్షనును అనుమతించవలసిందని అడిగారట. గురువారం సాయంకాలం వరకు పంచాయితీరాజ్ కమీషనర్ నుండి అనుమతి రాలేదు; ఎన్నిక టైంలోగా వస్తుందని ఆశిస్తున్నారు.

మేము గతవారమే చెప్పాము— ఎం.ఎల్.ఎ.లు, ఎం.ఎల్.సి.ల ఓట్లు, సమితి ఎన్నికలలో పాచికలుగా వుపయోగించబడుతున్నాయని. దానికి ఇది ప్రత్యక్ష సాదృశ్యం!

* * *

వై. సి. రంగారెడ్డిగారు ఇంకా ఏ సమితిని ఎన్నుకోలేదట. వెంకటగిరిరాజాగారలు తమ సమితికి రమ్మని ప్రాధేయపడుతున్నారట. ఆయన విజయానికి తోడ్పడిన కాంగ్రెస్‌వాళ్ళుకూడా ఆయననుండి ఆ ప్రతిఫలాన్నే కోరుతున్నారట. మరి ఆయన అంగీకరించవచ్చునేమో!

సింగరాజు రామకృష్ణయ్యగారు కోవూరును ఎన్నుకోవచ్చునంటారు.

తమకున్న అవకాశాలను దుర్వినియోగపరచడంలో కాంగ్రెస్ వాళ్లకు ఏ ఇతర పార్టీలవాళ్లూ తీసిపోవడంలేదు!

* * *

కావలిలో గునుపాటి రామచంద్రారెడ్డిగారికేమకు చిలువకట్టలేమని అంటున్నారు. అక్కడ ఒకవర్గంవారి భవిష్యత్తునుతేల్చేది ఆ ఓటేనని ఆవర్గంవారి భావమట. 15వేది ఎన్నిక జరిగిన ఐదుపంచాయితీల్లో ఒకటి రెండైనా రాకపోతాయా అని అయ్యపరెడ్డి వర్గంవారు ఆశిస్తుండినారు. ఇప్పుడు ఏమా యానాదిరెడ్డిగారి వర్గానికేపోయ్యాయి. ఈ ఐదు పంచాయితీలూ ప్రత్యర్థులకుపోతే, సమితిలో తమకు అవకాశంలేదని అనం వారివర్గంనుండి వినబడుతుండినది. ఇప్పుడు ఒకటి వస్తే గెలుస్తామంటారట. అదెట్ల సాధ్యమో, ఎట్లా సాధ్యంచేసుకున్నారో మేము చెప్పలేము. ప్రయత్నాలు వదలి నట్లులేదు; దావ్పుకుకుల సమస్యగా పోరాటం జరుపుతున్నట్లేవుంది.

కలికి యానాదిరెడ్డివర్గంనుండి వినిపిస్తున్న అంచనా 20:16.

* * *

బుచ్చిసమితికి ముఖ్యమంత్రి అన్న దమ్ముడు శ్రీ వెంగళరెడ్డి రానేవచ్చాడు. ఆయన పచ్చారపడంకంటే, ఆయన్ను తీసుకొచ్చిన సమం వచిత్రంగా వుంటుంది. వెంగళరెడ్డిగారిని పొడ్ల లక్ష్మీనరసారెడ్డిగారు డిన్నరుచేశారట. బుచ్చిలో పొద్దవారి ఇంటికి పోయివచ్చారట. నెల్లూరులో మంత్రి సంజీవరెడ్డిగారింకా బసుకున్నారట. ఇంతకూ ఆయనరాక ఫలితం ఏమిటో అర్థంకావడంలేదు. సంజీవరెడ్డిగారు సంధివ్వలేదని తెలిసింది. అసలు ఆయన వచ్చింది సంజీవరెడ్డిని లక్ష్మీనరసారెడ్డి వైపు త్రిప్పడానికి ఆయన తిరగనప్పుడు, వెంగళరెడ్డిగారిరాక పొద్దవారిని సంతృప్తి పరచడానికి వుపయోగిస్తుంది.

లక్ష్మీనరసారెడ్డిగారు అభ్యర్థిగా ప్రకటితమయ్యేసరికే, వేనకూరివారి యూత్ స్పెషల్ కదలిపోయింది. ఇక అవకాశమేదీ? పొలరెకు 17 ఓట్లు వున్నాయని ఆవర్గంవారన్నారు. ఇందులో రెండుమూడు పేర్లుకూడా చెప్పారు. అందులో రెండైనా 17 నుండి తీసివేసుకోవలసినదేమో నని పించింది. గోపాలకృష్ణారెడ్డిగారు కోరినప్పుడు వుండదన్నాడు శ్రీ లక్ష్మీనరసారెడ్డి. పోనీ ముందుగానైనా రంగంలో దిగాడాఅంటే, అదీలేదు. ఆఖరుకు లక్ష్మీనరసారెడ్డిగారు రైలుదప్పిన ప్రయాణీకుడైనాడు!

తాజా వార్తలు

- గునుపాటి రామచంద్రారెడ్డిగారు కావలికి పోవడం విరమించుకున్నట్లుంది; కలెక్టరుగారు అనుమతించినట్లులేదు. ఇక రామచంద్రారెడ్డిగారు ఇందుకూరుపేటకే పోవలసివుంటుంది. అదీకాక, కావలిమీద ఆనంవాళ్లకు ఆశ పోయిందంటున్నారు.
- వై. సి. రంగారెడ్డిగారు ఆఖరుకు రాపూరు ఆప్టు చేసుకున్నారట. తమకు గెలుపుతెచ్చే ఓటు ఇదే నంటారటరామగోపాలరెడ్డివర్గంవారు.
- మంత్రి శ్రీ సంజీవరెడ్డి రాపూరుకు అప్టు చేసికొన్నారట. ఇప్పుడు ఆప్షణ చెల్లదని కలెక్టరుకు పిటిషన్ పెట్టారట. అదినారాయణరెడ్డి గెలుపు విషయంలో అనంవారికి సందేహాలు లేవుకాబట్టి, ఈ విషయాన్ని అంతగా పట్టించుకోరేమో!

* * *

కోవూరులో కమ్యూనిస్టులు కాటంరెడ్డి వెంకటరామరెడ్డిగారిని, సిండికేటీయులు— అంటే వేమారెడ్డి వెంకురెడ్డివర్గంవారు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డిగారిని బలపరుస్తున్నారు. శ్రీనివాసులురెడ్డికి సిండికేటు సహాయాన్ని పాపిరెడ్డిగారు సంపాదించి పెట్టినట్లున్నారు. ఇంకోమార్గం లేదుకాబట్టి వాళ్లూ అడగాల్సిన మాటలడిగి, తీసుకోవల్సినమాటలు తీసుకొని, ప్రచారాని కుపక్రమించినట్లున్నారు. శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారింట ఒక డిన్నరులో పుభయులూ కలుసుకోవడంద్వారా వీరి సమితి కలయిక పూర్తయినట్లుంది.

కమ్యూనిస్టులు ముగ్గురట— పొకచర్ల, రేగుంటపాడు, యల్లాయపాలెం ప్రెసిడెంట్లు. ముగ్గురూ కలుసుకొని వెంకటరామరెడ్డిని బలపరచుటకు నిర్ణయించుకున్నారట. ఈబలపరచడంలో సిద్ధాంతంఏదైనా ఇమిడివున్నదాఅని వారిలో ఒకకామ్రేడును ఈపరిశీలకుడు అడిగాడు. అదేమిలేదు; కోఆప్షన్లలో శ్రీనివాసులురెడ్డివాళ్లు రెండు సీట్లు ఇస్తానన్నారు, వెంకటరామరెడ్డివర్గంవారు మూడుసీట్లు 'ఆఫర్' చేశారు, ఇది లాభదాయకంకాబట్టి కడకు వెంకటరామరెడ్డిగారినే బలపరచుటకు నిర్ణయించుకున్నాం అన్నాడు. అయితే ఆ కామ్రేడు ఒకమాటన్నాడు—కో ఆప్షన్ లో క్యాస్ ఓటింగు వుంటుందని, వెంకటరామరెడ్డిని బలపరచేవారిలో ఒకరిద్దరైనా తమ అభ్యర్థులకు ఓటుచేయకపోవచ్చునన్నాడు. అంటే కమ్యూనిస్టు అభ్యర్థులు ముగ్గురూ గెలిచే అవకాశం వుండకపోవచ్చునన్నమాట. మూడును అరుచేసికొని సమితిలో 'వా యిస్' సంపాయించుకోవచ్చుననేది కమ్యూనిస్టుల వుద్దేశ్యంగా వున్నట్లుంది. తమ వ్యతిరేకులు అధ్యక్షులైన తలమంచి వంటిబోట్ల, తమసమితి వ్యక్తి ప్రతిష్ఠించుకోవడంకూడా వారి సంకల్పంగా వున్నట్లుంది. వారి దృష్టినుండి చూచినప్పుడు వారివైఖరి సరైనదేనని చెప్పవలసి వుంటుంది.

ఇంతకూ కోవూరులో గెలుపెవరిది అంటే గట్టిగాచెప్పే ధైర్యం ఎవరికీ లేదు. ఒకరన్నారు— వెంకట్రామరెడ్డికి 16, శ్రీనివాసులురెడ్డికి 15 వున్నాయి. ఇద్దరి వైఖరి అస్పష్టంగా, ద్వంద్వంగా వుంది. ఆ ఇద్దరూ శ్రీనివాసులురెడ్డి వైపు మొగ్గవచ్చు—అన్నాడు ఆ విషయజ్ఞుడు. ఈఅంచనా వాస్తవానికి సమీపంగా వుండవచ్చునేమో!

* * *

వెంకటగిరి రాజాలకు ముఖ్యమంత్రి మాట వుంది; ఉపముఖ్యమంత్రి అండ వుంది; హోంమంత్రి సిఫారసువుంది; మన మంత్రి సానుభూతివుంది. ఇన్నివుండికూడా, వెంకటగిరిలో కాలూనడానికి ఇంకా గట్టి చోటు దొరకలేదు. ఎస్టేటును ప్రభుత్వం స్వాధీనం చేసుకునేటప్పుడుకూడా రాజాగారలు ఇంత మనోవ్యథను పొందివుండరేమో ననిపిస్తుంది!

ఆ రెండుపట్ల మైనారిటీ మైనారిటీగానే వున్నదంటున్నారు. రాజకీయవర్గానుండి సహాయం లభిస్తే గట్టెక్కవలసిందే కాని, డబ్బుకుగిబ్బుకు లొంగుబాటు కనపడడం లేదంటున్నారు. రాజాగారు లెక్కేసుకుంటున్న ఒక ప్రెసిడెంటు ఇలాకా మనిషి రహస్యంగా అన్నాడు— నా ఓటు రాజా ప్రత్యర్థులదేనని. ఇది విన్నతర్వాత ఇటు వంటివాళ్ళు ఇంకెందరున్నారోననిపించింది. వెంకటస్వామిరెడ్డి అంతులేదు కాని; రాఘవరెడ్డి, ఆ వర్గంలోని ఒకరిద్దరు ముఖ్యులు రెండురోజులు నెల్లూరులో వుండినారు. ఈ సమయంలో వీరి నెల్లూరు మకాంకు కారణమేమా అనే సందేహం కలిగింది; కాని సమాధానం దొరకలేదు. సంజీవరెడ్డిగారి పలుకుబడి ఈ సమితిలోని ఆయన వర్గం వారిమీద ఏ మాత్రం పనిచేసినా రాజాగారు గెలుస్తారు; లేకుంటే సమితి వెంకటస్వామిరెడ్డివర్గందే.

* * *

రాపూరు విషయం సరైన పరిస్థితి తెలియలేదు. వెంకటరత్నంనాయుడు వర్గానికి చెందిన అధ్యక్షులను హైదరాబాదుకు తరలించారట. వాళ్లను అనంవారి వర్గంవారు చూచారట. ఒక గులించర్ల ముఖ్యుణ్ణితీసుకొని, వారి క్యాంపుకుపోయి, ఆ అధ్యక్షుణ్ణి కారులో వేసుకొని, తిరిగి చూడకుండా నెల్లూరుకు పరుగిస్తుంటే, ఆ కారు దారిలో ప్రమాదానికి గురైందని, కొందరికి దెబ్బలుకూడానని ఒక వార్త. సమితి ఎత్తిత్తు, ప్రలోభాలు, బలాత్కారాలు ఎంత త్రీవంగా, బాగు ప్చారకరంగా వున్నాయో చూడండి! గులించర్ల ప్రెసిడెంటు బలాత్కారాన్ని ఆ సమితి బలాబలాల సంకట స్థితికి సూచనగా తీసుకోవచ్చునా?

* * *

గూడూరు పరిస్థితి 'కీజా' దానేకాదని బలాబలాలు సుస్పష్టంగా తెలిసింది. చంద్రశేఖరరెడ్డిగారి అభ్యర్థియైన సి. సి. ఆర్.కు మంచి మెజారిటీ కన్పిందిటున్నారు. మెజారిటీఎంతైనా, గెలుపు సి.సి.ఆర్.దే.

* * *

పేరారెడ్డిగారి క్యాంపులెక్క 39; రామకృష్ణారెడ్డి నోటిలెక్క 28. జనవాక్యం పేరారెడ్డి పేరును వినిపిస్తుంది. ఏమైనా పేరారెడ్డిగారు పోటీలేకుండా ఐక్యతగిన వ్యక్తికారా?

* * *

కోటలో పోటీ అనేదే ఆశ్చర్యకరమైన విషయం; అందులో విద్యారంగానికి పరిచితులైన కొత్తపాలెం హైస్కూలుదాత శ్రీ రామశేషారెడ్డి నల్లపరెడ్డి వారికి ప్రత్యర్థి కావడమనేది మరీమరీ ఆశ్చర్యాన్ని గొల్పే విషయం. ఇక్కడ బలాలనుగూర్చి కాని, ఫలితాన్నిగూర్చి కాని చెప్పుకోవలసిన అవసరంలేదు.

* * *

వింజమూరులో కొత్త పరిణామాలేమీ లేవు. కొండపనాయుడుగారు తనబలాన్ని ఇనపపెట్టెలో భద్రపరచుకొని, తాళం బొడ్లో వేసుకొని హాయిగా కూర్చొని వున్నారు. అయినా పోటీ అనే ఆర్భాటం వున్నట్లుంది. మాలకొండయ్యచౌదరిగారు దొరికినట్లున్నారు- డబ్బు దండగ చేసుకో దానికి, ఓటమి తెలిసి అభ్యర్థిత్వాన్ని మోయడానికి!

* * *

వెంకటాచలంలో దళయ్య ప్రత్యర్థులు 'శానాకేట్' బలంమీద ఎక్కువగా ఆధారపడినట్లున్నారు. పిచ్చికాని, ప్రేమమైనా అంత హోల్‌సేల్‌గా వుంటుందా!

బుచ్చి పోటీలేదు

బుచ్చిలో పొద్ద లక్ష్మీనరసారెడ్డి వర్గంవారంతా ఈ రోజు విశ్రాంచేశారు. అంటే అక్కడ పోటీయే లేదన్నమాట.

జనవాణి

(2 వ పేజీ కొరవ)

దానికింద జతచేర్చిన లఘువ్యాఖ్య "మహో భావాల వి. ర. సం. కి కార్యదర్శుల" అనేదిమాత్రం సరికాదు. అది వాస్తవ విరుద్ధమైన వ్యాఖ్యకూడా అని మనవి. నా వల్ల, మా సంస్థవల్ల మీ పాఠకులకు ఏర్పడివుండగల దురభిప్రాయాలను తొలగించేందుకైనా, విప్లవ రచయితల సంఘం కార్యదర్శిగా ఈ నా వివరణను ఇస్తున్నాను.

కావలి. —కె. వి. రమణారెడ్డి
(విప్లవరచయితల సంఘం)
కార్యదర్శి,

నేను మార్క్సిస్టు అభ్యర్థికాదు!

గతవారంపత్రికలో నన్ను 'మార్క్సిస్టు' అభ్యర్థిగా చిత్రించారు. అది వాస్తవంకాదు. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి 'ఇండిపెండెంటు'అభ్యర్థిగా నేను పోటీచేశానుగాని, ఏ రాజకీయ పార్టీ పక్షానగాదు. ఈ విషయాన్ని వెల్లడి చేయండి.

నెల్లూరు. సింగరాజు రామకృష్ణయ్య

(రామకృష్ణయ్యగారు చాలాటెక్నికల్‌గా వివరణం పంపారు. 'మార్క్సిస్టు' అభ్యర్థి కాదన్నారుగాని తాను మార్క్సిస్టు కాదు అనలేదు గమనించండి! —సం.

కోర్టుప్రకటన సవరణ

26-6-70 తేది ఆదివారం జైలు 9-వ పేజీలో ప్రచురించిన శ్రీ. ము. కోర్టు స్టైలు నెం. O. S. 213 of 68 E. P. 239 of 69 లో వాదిపేరు రేవా కవి బీ నారాయుడు అనుటకుబదులుగా రెవర కవిబిరాయుడు అని చదువ కొనవలెను.

—మేనేజరు, జ. జై.

దర్శి డి॥ ము॥ కోర్టులో

O. S. 71 of 69 E. P. 38 of 69

తల్లం సత్యనారాయణ—వాది (డి.హో.)
దగ్గుబాటి నాగిరెడ్డి —ప్రతివాది (జె. డి.)

ప్రతివాదితాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 23-9-70 తేది ఉదయం 11 గంటలనుండి కోర్టువారియెదుట బహిరంగమైన వేలం వేయబడును. కావలసినవారు పాటసొమ్ముతో కోర్టుకు హాజరై పాడవచ్చును.

షెడ్యూలు: దర్శి తాలూకా, గుడిపాడు గ్రామములో (1) నె 220 రు పట్టాదాఖలా సర్వే నెం. 300/4 రు కోరుమెట్టు య 2-56 ట్లకు హద్దులు: [తూ] దగ్గుల చినరంగయ్య భూమి. [ద] దగ్గుల రంగయ్య భూమి [ప] దగ్గుల చినరామిరెడ్డి భూమి [ఉ] కంచె చిలమయ్య భూమి యీలోని య 2-56 ట్లు లేక 1-036 హె. సర్కారు పాట రూ 800 లు. (2) నె 220 రు పట్టాదాఖలా సర్వే నె 302/2 రు కోరుమెట్ట య 1-12 ట్లకు హద్దులు: [తూ] దగ్గుల చినరామిరెడ్డి భూమి [ద-ప] అనాదీనం [ఉ] దగ్గుల గాలిరెడ్డి భూమి యీలోని య 1-12 ట్లు లేక 0-454 హె. సర్కారు పాట రూ. 500 లు. (3) నె 216 రు పట్టా పట్టాదాఖలా సర్వే నె 284/2 రు కోరుమెట్ట య 3-60 ట్లకు హద్దులు-[తూ] మొగిలి బంగారయ్య వగయిరాల భూమి. [ద] కటారు వెంకటయ్య భూమి [ప] వంకాయల సంజీవు భూమి [ఉ] దగ్గుల శేఖరరెడ్డి భూమి యీలోని య 3-60 ట్లు లేక 1-457 హె. సర్కారుపాట రు. 600. (4) నె 214 రు పట్టాదాఖలా సర్వే నెం. 283/1 రు కోరుమెట్ట య 4-70 ట్లకు హద్దులు: [తూ] కటారు వెంకటయ్య భూమి [ద] వంకదారి [ప] వందిక్ల లక్ష్మయ్య, గురవయ్య, కంచె పిచ్చయ్య వగైరాల భూమి [ఉ] వంకాయల సంజీవు భూమి. యీలోని య 4-70 ట్లు లేక 1-902 హె. సర్కారుపాట రూ. 1700లు.

—డి. శ్రీరామమూర్తి, అడ్వకేటు.

దర్శి డి॥ ము॥ కోర్టులో

Vizayawada Sub-Court
Sc. 427 of 67 E. P. 48 of 69

వానమంద్ర వెంకటేశ్వర్లు —డి. హో.
బగర్లపూడి శేషయ్య —జె. డి.

ఈ నెంబరు ప్రతివాదితాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 2-9-70 తేది పగలు 11 గంటలనుండి కోర్టువారివలన బహిరంగమైన వేలంవేయబడును. పాటలు పెట్ట దలచువారు పాటసొమ్ముతోవచ్చి పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు: దర్శితాలూకా బాపాపురం గ్రామములో ప్రతివాది కాతాకు నె 58 రు పట్టాదాఖలా సర్వే నెం. 204 రు 6-74ట్లు కిస్తు రూ 4-18 లు. Dis పట్టాదాఖలా సర్వే నె 144/2 రు య 0-48 ట్లు, కిస్తు రూ. 1-98 లు, మొత్తం య 7-22 లు.

మొత్తం కిస్తు రూ 6-10 లు. గెం హద్దులు వాటిలోను రైలుకట్ట [ఉ] నేమని హద్దులు: [తూ] శ్రీకకం సుబ్బారావు భూమి [ద] నన్నాల బ్రహ్మారావుగారి విశ్వయింపకం [ప] శేంబమునంచిళ్ళగారి భూమి [ఉ] బాయినూంగారి భూమి, యీలోని మొత్తం య 7-22 ట్లులో ఉత్తర పూర్వమి సుబ్బ హ్మణ్యంగారి సమష్టి 1/2 వాగముగారి ప్రతివాది కాతాకు సమష్టి 1/2 వాగము య 3-61 ట్లు లేక 1-461 హె. సర్కారుపాట రూ. 1800 లు.

—డి. శ్రీరామమూర్తి, అడ్వకేటు.

జీవితాశయము

★ ★

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడివిడి	రు. 0-30

ప్రకటన

నెల్లూరుజిల్లా కావలిగ్రామ వాస్తవ్యులు కొత్తపల్లి రామబ్రహ్మంగారి భార్య కామేశ్వరమ్మ యుండుమూలమున యావన్మందికి తెలుపడ మేమనగా:- నా భర్త రామబ్రహ్మంగారు కుటుంబ మనస్పర్థలవలన అప్పుని భార్యా బిడ్డలకు పెంపకుండా యిత రస్త్రీ అన్యాక్రాంతములుచేయ ప్రయత్నిస్తు న్నట్లున్నది. కావున మాకుటుంబాభ్యుదయం బింది యెవ్వరైనా విక్రయములు, అధమానములు మున్నగు అన్యాక్రాంతములు చేసి కొనిన అవి మా హక్కులను బద్దగించవు, చెల్లవు.

-కొత్తపల్లి కామేశ్వరమ్మ.

నర్సీపట్నం డి॥ ము॥ కోర్టులో

E. P 255 of 69 O. S. 5 of 66

కాళింగ సింహాచలం —వి. హో.

మట్టా సూడాలమ్మ వగైరా —వె. వి. లు

— వేలం ప్రకటన —

వారి ఈ నెంబరు డిక్రీ కా కి రాబట్టు కొనుటకుగాను వె. వి. ల కాలాకు యిస్తి రూపాయలకు అనగా యీ క్రింది వుపహ రించిన షెడ్యూలులాలకు స్థిరాస్తి వేలము నకు వరజాస్తు చేయుచున్నందున కోర్టువారు 6-8-70 తేదికి వేలమునకు వాయిదావేసి నారు. కావలసినవారు సదరు తేది వగలు 11 గంటలకు హైకోర్టులో హాజరుఅయి కోర్టు వారు నిర్ణయించిన షరతుల ప్ర కా ర ము పాటుకొనవచ్చును.

షెడ్యూలు: విశాఖపట్నం డి॥ నర్సీ పట్నం నుండి॥ కొండపాళెం గ్రామము కాలాకు వి రా యించి మెట్ట స. నె. 116 యు 1-62 క్లు రూ. 10-00 లు గవర్న మెంటుపన్ను చెల్లే భూమికి హద్దులు [తూ] మట్టా సింహాద్రి కా॥ వీరాయిపాలెంబ భూమి [ద] గోర్ల [ప] గవర్నమెంటు పోరం బోకు [ఉ] మట్టా అప్పన్న కాలాకు ఈ నెంబరులోభూమి. వాటికిమ్మతు రూ. 400 అమీనా విలువ రూ. 2430 లు.

—జయంతి నరశింహశర్మ,
వాది అడ్వకేటు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

T. S. C. File S. C. 135/66

E. P. 246/69

చెన్ను సత్యవతి వగైరా —డిక్రిదారోల్లర్లు.

వెమ్మసాని జయరామయ్య —వె. డెట్టరు.

ఫై నెంబరు డిక్రిదారీ వసూలు నిమిత్తం ఎత్తివేయబడిన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఫై కోర్టువారు 17-8-70 తేది ఉ. 11 గం. బహిరంగముగా వేలం వేయుదురు.

— షె డ్యూ లు —

గుంటూరు డి॥ తెనాలి సబ్‌డి॥ బుర్రి పాళెం గ్రామంలో పట్టానెం. 117, డి. నెం. 115 గల యు 12-79 సెంట్లు మాంజాయిలె వె. డి. కు తీవితపుహక్కుగల వేలంకావల సిన అస్తిది హద్దులు:- [తూ] దొంక, [ద] పెద్దమనేని రామచంద్రరావు, [వ] డిటో, [ఉ] వెమ్మసాని సూర్యనారాయణగారి కార్య అన్నపూర్ణమ్మ. ఈ హద్దులమధ్య యు 1-30 సెంట్లు శేరీ మాగాణి భూమిలో వె.డి.కు గల life nterest మాత్రం

డి. హెచ్. ఆర్. కిమ్మతు- 1000/-
అమీనా కిమ్మతు- 2500/-

—ఎల్. వి. ఎస్. హనుమంతరావు.
డి. హో. అడ్వకేటు.

ఒంగోలు సమితుల జాతకాలు

కొండపిలో కిష్టపరిస్థితి?

ఎక్కడా సభ్యులుకాని నాయుడు ద్వయం ఈ సమితిలో సభ్యులవుతారా?

ఒంగోలు జిల్లాలోని సమితుల పరిస్థితి స్థూలంగా ఇదీ—

కొండపిలో మొదట నాయుడుగారి అభ్యర్థి రావచ్చునన్నారు. కాని తర్వాత పరిస్థితులు శ్రీ దివి వీరయ్యచౌదరికి అనుకూలమైనవి. నాయుడుగారు అనవసర తలో రాజకీయంచేయడం; సీతారామయ్య-పట్టాభి ఐక్యంగా వ్యవహరించలేకపోవడం ఈ సమితిలో నాయుడుగారి వర్గం బలహీనపడుటకు కారణ మంటున్నారు. నాయుడుగారి వర్గం కంటే దివి వాళ్ళకు రెండు ఓట్లు ఎక్కువ వుండవచ్చునని ఒక మాట; ఇంకా ఎక్కువని మరొకమాట. ఈ స్వల్ప తేడాన్ని అధిగమించగలమని నాయుడుగారి వర్గం విశ్వాసం. ఎట్టా అధిగమిస్తారో అనేది ఇదివిద్దంగా తెలియడం లేదు.

శాసనసభ్యులైన నాయుడు ద్వయం ఇంతవరకు ఏ సమితిలోనూ సభ్యులు కాదట; వాళ్ళు ఇప్పుడు కొండపిని ఎన్నుకొనే అవకాశమున్నదంటారు. ఇంకొక మార్గం నుండి వచ్చే వర్తమానం ప్రకారం -ఈసారి అభ్యర్థిగా పట్టాభిని కాకుండ, ఇంకొకర్ని పెట్టి, నాయుడుగారివర్గం సమితిని పట్టుకొనే అవకాశమున్నదంటారు. మాచవరం అదెయ్యతో సర్దుబాటు మాట ఒకటి వినబడింది; అది ధృవపడలేదు. ఇంతకూ చెందురామానాయుడుగారి మనసులో ఏ పరిష్కారమార్గం వున్నదో మరి!

* * *

ఉలవపాడులో రంగరాజు గెలుపు రూఢి అంటున్నారు. సుందరయ్య పక్షంగా ప్రయత్నాలు మాత్రం విరమింపబడినట్లు లేదు. ఒకమంత్రి రంగరాజుకు అనుకూలమైతే, సుందరయ్యకు ఒకమంత్రి ప్రత్యక్షంగా, ఇంకోమంత్రి పరోక్షంగా పని చేస్తున్నారని వదంతి. అదేమో, ఈసారి మొదటినుండి ఈ సమితి ధ్వని సుందరయ్యకు వ్యతిరేకంగానేవుంది.

* * *

కనిగిరి సమితిలోని 49 ఓట్లలో (చినయిర్లపాడురు ఎన్నిక జరగలేదు) తిరుపతి నాయుడుగారికి 27 ఓట్లు వున్నాయని 'డైయిమ్' చేస్తున్నారు. ఇందులో కమ్యూనిస్టులవి ఏడు ఓట్లు కాబోలు వున్నట్లున్నాయి. తిరుపతి ఓట్లన్నీ రాజధాని మకాంలో వున్నట్లుంది. శాసనసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డి 18 తేది ఎన్నిక సమావేశానికి హాజరుకాక పోవచ్చునని ఒక రంటారు. వెంకయ్యనాయుడుగారికి వ్యతిరేకమైకాదు; బలంలేకుండా హాజరుకావడం దండగనే వుద్దేశ్యంతో నుంటారు. తాను హాజరు కాబోవడంలేదనే విషయం చెందు రామానాయుడుగారితో చెప్పాడని కూడా అంటారు. ధృవపరచుకొనే అవకాశం లేదు.

వెలిగండ్లలో శ్రీ పి బ్రిరెడ్డి గారి పోటీయే వుండకపోవచ్చు.

* * *

పొదిలి సమితిలో ఎం. ఎల్. ఎ. నారాయణస్వామి బలంతో కమ్యూనిస్టు కాశిరెడ్డిగారు ప్రెసిడెంటు అవుతారు. కో అప్షన్‌లో నారాయణస్వామివర్గం 4 తీసుకున్నదట. 53 మందిలో నారాయణస్వామి స్వంతబలం 27 అని వార్త.

దిగేమైనా చెప్పండి- కాంగ్రెసువాళ్ళు కమ్యూనిస్టులతో కలవడమనేది, ఏనాటి కైనా, ఆత్మహత్యా సదృశంగా వుంటుంది. రాజకీయమైన సిద్ధాంత విశ్వాసాలులేని వాళ్ళవల్లనే కాంగ్రెస్ ఈ దుస్థితికి వచ్చింది. కమ్యూనిస్టులలా అట్టనే తయారైనారనుకోండి! అయితే ఒకచోటా- ఎవరితో కలిసినా, ఏమి సర్దుబాట్లుచేసికొన్నా కాము కమ్యూనిస్టుల మనే సంగతి మరచిపోరు; కాంగ్రెసోళ్ళకు ఆ సంగతే జ్ఞాపకానికి రాదు!

* * *

తర్లుబాడులో ముగ్గురు అభ్యర్థులు. ఇద్దరు వెంకటరెడ్డు, ఒక కృష్ణారెడ్డి. ఆ గ్రూపులో రావి వెంకటరెడ్డి రంటే, గాయం వెంకటరెడ్డికి బలం ఎక్కువట. అందువల్ల గాయంవారే కోరుతున్నారట. సానికొమ్ము మాలకొండారెడ్డిగారికి మాత్రం రావి వెంకటరెడ్డిగారిని చేయాలని పట్టుదల. మహానంద - నారాయణస్వామిగారలు కృష్ణారెడ్డిని బలపరుస్తున్నారు. కృష్ణారెడ్డి గెలవవచ్చు నంటారుగాని; మేము చెప్పలేము.

* * *

కార్లూరులో శ్రీ దిరిశాల రమణారెడ్డి గారి అభ్యర్థిగా శ్రీ వెంచయ్యకే అవకాశ మంటున్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికలలో మహానందవర్గం బాగదెబ్బతిన్నదట. ఇరవై ఇరవైబదు పంచాయతీలను ఈవర్గం కోల్పోయిందంటున్నారు.

కర్నూలుతిల్లా సమితుల్లో ఎర్రగొండపాళెంలో ఇప్పుడు సమితిరాజుగావుంటున్న కమ్యూనిస్టు సానుభూతిపరుడైన ఏగినాటి కోటయ్యగారే ఈసారి సమితిని పట్టుకోగలవచ్చు.

మార్కాపురంలో కందుల ఓబులరెడ్డి వచ్చితీరుతాడనేది మొదటినుండి అనుకోబడుతున్నది. జంకె రామరెడ్డి వర్గం రాలేదంటారు. ఓబులరెడ్డిగారు జి. వ. ఛైర్మెన్ అభ్యర్థికూడా.

వేస్తవారపుపేట, గ్రిద్దలూరు సమితులు పీడితలచంగారెడ్డిగారివేననేది స్పష్టమై పోయింది; అయన ఎవరిని అభ్యర్థులుగా పెడితే వారే అధ్యక్షులవుతారు.

* * *

ఒంగోలు ప్రాంతపు సమితులలో- ఒంగోలు సమితికి పోతల చెంచయ్యగారికి, మంత్రి చెందురామానాయుడు వర్గం గట్టి పోటీపెట్టిందని వినికిడి. ఇది సర్దుబాటవుతుందో, చివరివరకు వుంటుందో చూడాలి మరి!

మద్దిపాడులో శ్రీ మోపర్తి వున్నయ్య చౌదరికి పోటీలేనట్లే. కొరిశపాడులో సిండికేట్- స్వతంత్ర- కమ్యూనిస్టు కూటమి శ్రీ చండు రామకృష్ణారెడ్డికి పట్టంకట్టాలని గట్టిగా శ్రమిస్తున్నది. శ్రమ ఫలిస్తుందో, వృధా అవుతుందోమరి!

సంతమాగులూరు ప్రస్తుత ప్రెసిడెంటు శ్రీ చింగా పిరయ్య ముఖ్యమంత్రిగారికి ముఖ్యుడు. ఈసారి అయనకు చుక్కెదురవుతున్నదా అనే మాటలు వినబడుతున్నాయి. వాతావరణం స్వతంత్ర పార్టీయుడైన కొణిదన నర్పంచ్ నాగయ్యకు అనుకూలమని అంటున్నారు. అధికారబలంగల వారినుండి అంత సులభంగా సమితి బయటపడుతుందా అనే మామూలు సందేహం వుండనేవుంది.

పేటపాళెంలో ప్రస్తుత ప్రెసిడెంటు, మంత్రి నారపరెడ్డిగారి సన్నిహితబంధువైన దొండా రామస్వామిరెడ్డి; సిండికేట్ ప్రగడ కోటయ్య అభ్యర్థివైపునుండి గట్టిపోటీ ఎదుర్కొంటున్నట్లుంది. సిండికేట్ క్యాంపు రాష్ట్రేశ్వర ప్రాంతానికి గుడారం మార్చినట్లు, మొదటిసభ్యులు అందులోవున్నట్లు వదంతి.

వరుదూరులో స్వతంత్ర పార్టీసపోర్టుతో సిండికేట్ అభ్యర్థి శ్రీ ముప్పుకూరు నారాయణకు మంచి ధాన్యపు కనవడుతున్నాయంటున్నారు. —మా ప్ర. వి.

రైతులోకం

(3 వ పేజీతరువ)

వేస్తాము. మనకు అటువంటిరకాలు కావాలి. 'కాంస' అన్నిఒధాల శ్రేష్ఠమైన రకమే. నూరురోజులకే వస్తుంది; గింజ సన్నంగా, నాణ్యంగా వుంది. అన్ను మా బాగుంటుంది; మొలగొలుకు ధరవుంది; ఎడగారుకుకూడా వేసుకోవచ్చు. కాని విరుగుడు ఎక్కువని, దియ్యం దిగుబడి తక్కువనే కారణంతో వ్యాపారస్తులు కొనడం లేదు; మార్కెట్ లేనందువల్ల అది వ్యాప్తి చెందలేదు. నెల్లూరు రిసర్చ్ స్టేషన్‌వాళ్ళు తయారుచేసినవిత్తనం విడుదలైతే, అదెంత వరకు వుపయోగపడబోతుందో చూడవలసి వుంది.

ఈ సమయంలో వ్యవసాయంలో పరిశోధనాశీలియైన శ్రీ వై. వి. రెడ్డి ఐ.ఆర్. 20 సాగుచేసి, అది బాగున్నదని చెప్తున్నాడు. ఇది ఐ. ఆర్. 8- టి. కె. ఎం. 6 కలయికతో వీక్షణిన సన్నరిగింజట. నాలుగు నెలల లోపుగానే వండిందట. ఐ. ఆర్. 8 వలెనే ఎక్కువ ఎరువులను తీసుకొని, ఎక్కువపంట ఇస్తుందట. అయితే ఐ ఆర్.8 కంటే పైరు ఎత్తు ఎదిగిందట. ఇతరరకాల కంటే రెగుళ్లు తక్కువని; పిడివాటు, సుడి పిడిలో వడ్లు సులభంగా రాలుతున్నాయని కూడా వారు చెప్తున్నారు. వై. వి. రెడ్డి గారు ఫిబ్రవరిలో వేశారు; ఎకరాకు మూడు పుట్లు పండిందట. రోహిణికార్తె అదునులో అయితే ఇంకా ఎక్కువ పండవచ్చునని వారి అభిప్రాయం. ఇది సన్నని నాబాకు రకం కాబట్టి, మార్కెట్ బాగుండవచ్చునని శ్రీ వై. వి. రెడ్డిగారంటున్నారు. ఐ. ఆర్. 20 కి సంబంధించి వై. వి. రెడ్డిగారు ఇంతకంటే వివరాలు ఇవ్వలేదు. ఏ తేదీ నారుపోసి, ఏ తేదీ కోసిందిు ఏపి ఎరువులు ఎంతెంత వేసింది మున్నగు వివరాలు కూడా చెప్పగలిగివుంటే, రైతులకు వుపయోగంగా వుండేది.

* * *

ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో ఎడగారుపైర్లు అంతగా బాగాలేవని రైతులు అంటున్నారు. తెగుళ్లు ఎక్కువగా వున్నాయనికూడా చెప్తున్నారు. ఎండలు తీవ్రంగా లేకపోవడం, మనగ్గా వుండడం దీనికి కారణమంటున్నారు. జిల్లా సంరక్షణాధికారి శ్రీ మాలకొండయ్యగారు ఎడగారు పైర్లలో అక్కడక్కడ పేరుపురుగు కూడా కనుపించిందని, అది ఈ పైరుకంటే దీని అడుగు మొలగొలుకు పైరుకు నష్టం కల్గించవచ్చునని, అందువల్ల రైతులు జాగ్రత్త వహించాలని చెప్తున్నారు. మొలగొలుకురుచ్చిలో చేపపిండివంటిది వేయడం కొంతవరకు వుపయోగకరంగా వుంటుందని మాలకొండయ్యగారి అభిప్రాయం.

* * *

మొలగొలుగు అడుగుకు కేనరిచేయడం ఇక్కడ చెల్లాలో అలవాటు. కొందరు పేరు కనగ వేస్తున్నారు. రెండ్రోజులనుండి పేరు కనగ గిట్టుబాటుగానేవుంది. కాని దాని కంటేకూడా పత్తి లాభదాయకంగావుందని చెప్తున్నారు. కోవూరు తాలూకా పోతిరెడ్డిపాళెంలో, నెల్లూరు తాలూకా నెల్లంటిలో దాదాపు రెండువందల ఎకరాలవరకు పత్తి సాగుబడిచేయబడి వుందని, మంచి దిగుబడి కూడా ఇస్తున్నవని వ్యవసాయశాఖాధికారులు, ఇతర రైతులుకూడా చెప్తున్నారు. ఎకరాకు 800 పౌనుల ప్రతిఫలస్తుందని, పౌను మూడురూపాయలు అమ్ముతున్నదని అంటున్నారు. అన్నీ సక్రమంగావుంటే రెండువేలరూపాయలు ఆదాయం వస్తుంది. పురుగుబాధ తక్కువ. రైతులు ప్రయత్నించదగినపైరు.

* * *

అధికారి అనేవాడు ఒకబోటవుండడు, వుండాలని ఆశించడంకూడా పొరపాటు. అధికారి మంచివాడైనపుడు ఇక్కడేవుంటే బాగుంటుందనిపించడం సహజం. ఆ అధికారి మంచితనం, సమర్థత ఇతర ప్రాంతాలుకూడా పొందాలని అనుకోకపోవడం కూడా సహజమే. చిత్రమేమిటంటే మంచి అధికారి వుండాలనుకుంటే వుండడు. పోతే బాగున్ననుకున్న అధికారి పోడు; అంటే ప్రజాభిప్రాయంమీద అధికార్ల రాకపోకలుండవు. మన ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికంటే, రాజకీయవాదుల ఇష్టాయిష్టాలకే విలువెక్కువ, చెలామణి ఎక్కువ.

నెల్లూరు వ్యవసాయశాఖ డిప్టీ డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజుగారిని ముత్తిరాంలోపోయి కృష్ణజిల్లాలో దార్శి తీసుకోమన్నారట; అయన స్థానంలో శ్రీ. కె. భాస్కరరావు గారిని వేయడం, వారువచ్చి దార్శి తీసుకోవడం కూడా జరిగిపోయింది. వచ్చిన భాస్కరరావుగారు ఎటువంటివారో మనకు కొత్త. కాని, పోయిన సుబ్బరాజుగారు మాత్రం చాలమంచివారు. వారి మంచితనం వ్యక్తిలోనేకాదు, పనిలోకూడా కనబడుతుంది. ఆయన ఆఫీసులోకంటే, ఎక్కువగా రైతుల పొలాల్లోనే కాలంగడిపేవారు. అధికారినన్నే భేషజంలేదు; షరాయి నలిగిపోతుందనే సందేహంలేదు; ప్రయాణం చేయాలనే బద్ధకంలేదు; ఏ విషయమైనా చర్చించాలంటే విసుగులేదు. రైతులతో తానూ ఒక రైతుగా మెలిగినవాడు శ్రీ సుబ్బరాజు.

సుబ్బరాజుగారిది వుస్తక పాండిత్యం కాదు. ప్రత్యక్షానుభవంతో కూడిన వ్యవసాయ విజ్ఞానం వారిది. వరికి సంబంధించి వారి అనుభవం అగణితమైనది. జిల్లాలో ఐ. ఆర్. 8 ఇంత శీఘ్రంగా వ్యాప్తిచెందడానికి సుబ్బరాజుగారు కారకులంటే అతిశయోక్తికాదు. ఎన్నో కొత్తరకాలొచ్చాయి; వచ్చిన రకాన్నంతా వెయ్యమని సిపారసు చేసేవాడుకాడు శ్రీ సుబ్బరాజు. మన పరిస్థితులకు, మన వాతావరణానికి ఏది సరిపడుతుందో చూడనిదే చెప్పలేనివాడు శ్రీ సుబ్బరాజు. నెల్లూరు జిల్లాకు అన్నిటికంటే 'బెస్ట్' అని సుబ్బరాజుగారు సిపారసు చేసింది ఐ. ఆర్. 8. సుబ్బరాజుగారు రైతులకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చేవారు; పొలానికి రమ్మంటే సంతోషంగా వచ్చేవారు. వారితో మాట్లాడడం ఎంతో సరదాగా వుండేది, విజ్ఞానదాయకంగావుండేది.

సుబ్బరాజుగారి మరణంలో చెప్పకోదగిన ఇంకో విశేషం- జిల్లాలోని వ్యవసాయ శాఖంతా ఒరవడిగా పనిచేసింది. సుబ్బరాజు- డి. ఎ. ఓ. లు వగైరాల ఒద్దికచూడ ముచ్చటగా వుండేది. ఉన్నతాధికారిననే గర్వంలేదు; అంతస్తులు అనలేలేదు. ఎక్కడకుపోయినా రామనందువలె తన క్రింది అధికార్లందరిని తీవునించా ఎక్కించుకొని తరలేవారు. తన వుద్యోగులతో అయన ఒద్దికకు ఒక చిన్న సాధ్యం చెప్తాను- కావలి డి. ఎ. ఓ. శ్రీ నరసారెడ్డి ఆత్మకూరు కాలాకాలోని తన స్వగ్రామంలో హంస చేశాడు. చేసింది నరసారెడ్డికాని, చేసింది సుబ్బరాజుగారు. నరసారెడ్డి చేతమొదలు కోతవరకు వి ఒకటి రెండు సార్లు మాత్రం పోయి చూస్తే, రాజగాను వీ పదిసార్లో పోయి పర్యవేక్షించినట్లున్నారు.

సుబ్బరాజుగారు జిల్లానుండి పోకున్నా రంటే నాకయితే కొరతగానేవుంది. భాస్కరరావుగారు ఆకొరతను మరపించగలరని ఆశిస్తాము.

● ● ● 220 ఏళ్లనాటి సంగతులు ● ● ●

ఈస్టిండియా కంపెనీ తొలిరోజుల్లో మద్రాసు సిపాయిలకు కమాండెంటుగా పనిచేసిన

'నెల్లూరు సుబేదార్'
మహమ్మద్ యూసఫ్‌ఖాన్

ముందుమాటలు మాని బంగోరె వెనక్కి వెళ్తున్నాననుకోకండి. చెప్పాలని అనుకోకుండా వుంటే వొక విషయం చెప్పాలనుంది. నూరేళ్లక్రితం నెల్లూరు పోలీసు ఆఫీసరుగా పనిచేసిన స్టైరెల్ వ్రాసిన గ్రంథంనుండి సేకరించబడిన "నూరేళ్లనాటి నెల్లూరు సంగతులు" జమీన్‌రైతులో ధారావాహికగా రాండదైనా ఆ సక్తితో చదివారనే అనుకొంటాను. స్థానిక చరిత్రకు సంబంధించిన చిల్లర అంశాలు బోలెడన్ని అందులో పుల్లేఖించబడినాయి.

ముఖ్యంగా 1857 నాటి సిపాయిల తిరుగుబాటుకు సమానాంతరంగా మద్రాసు ప్రాంతంలో బ్రిటిష్‌వారిపై తిరుగుబాటు పుద్యమాన్ని లేవనెత్తి విఫలులై, ఇంగ్లాండు వెళ్ళి స్వాతంత్ర్య సింహగర్జనలుచేసి స్వదేశానికి తిరిగివచ్చి తిరుచునాపల్లి జైలులో ఖైదీగా అనామకమైనచావు చచ్చిన 'వెంకటగిరి పిరుజ్జి'గూర్చి కొత్త సమాచారమేదైనా దొరుకుతుందేమోనని ఎందరో చరిత్రవేత్తలను అడుగుతూ వచ్చాను. దురదృష్టవశాత్తు ఏమీ లభ్యంకాలేదు, కనుక అతని పేరైనా దొరకలేదు, అఖరుకు మనజాతిలో అతను నడిపిన వీరోచితమైన పుద్యమానికి సంబంధించిన స్పృహైనా ఏమీ మిగల్లేదు.

మద్రాసు వెళ్ళినప్పుడు ఆరుద్రగారితో యీ విషయమై అవ్పుడప్పుడూ సంప్రతిస్తూ వచ్చినప్పుడు – అంతకంటే ముందు 1835 ప్రాంతాల్లో నెల్లూరు కలెక్టరు టి.వి. స్టోకహవుసగారి హయాంలో వొక తిరుగుబాటు పుద్యమగాథ పుందన్నారు. ఆ విషయమై వ్యాసానికి రూపంలో వ్రాయమని ఆరుద్రగార్ని అభ్యర్థించాను. "ఆ వొక్క విషయమే ఏంఖర్మ. బ్రిటిష్‌వారిపై తెలుగు దేశంలో రేగిన తిరుగుబాటు పుద్యమాలను గూర్చి ఎంతో విస్తారమైన చరిత్ర మరుగున పడివుంది. వీలుచూసుకుని జమీన్‌రైతుకు వీటినిగూర్చిన పెద్దవ్యాసమే ఒకటి వ్రాస్తాను"– అన్నారు. ఆరుద్రగారి ఆ స్టాండింగ్‌ప్రామిస్ అట్లానేవుంది.

ఆ వ్యాసంకోసం నేను నక్షత్రకుడిలా అడుగుతున్న తగులుకుంటుంటే – వొకసారి మాటల సందర్భంలో ఈ 'నెల్లూరు సుబేదార్' ప్రస్తావనవచ్చి, యీ సుబేదార్ను గూర్చిన వివరం ఫలానా పుస్తకంలోవుంది చూడమన్నారు. 'మద్రాసు సోల్జర్' అని ఆ పుస్తకంపేరు. మద్రాసు మిలిటరీ రెజిమెంటు చరిత్రనుగూర్చి వొక ఇంగ్లీషు ఆఫీసరు వ్రాసిన చిన్న గ్రంథమది. ఇటీవల్నే రాష్ట్రపతి వి.వి. గిరిగారు 225 ఏళ్లు నిండిన మద్రాసు మిలిటరీ రెజిమెంటు సభలో పాల్గొని కొన్ని పతకాలుకూడా బహూకరించి వెళ్లారు. ఆ సందర్భానికి తగినట్లుగా నాతో ఆరుద్రగారు ఆ విషయం సూచించారు. అయితే వేరే కార్యవ్యగ్రుడనై యీ విషయం కొలిక్కి పోలేకపోయాను. ఆరుద్రగారికి కృతజ్ఞత చెప్పుకుంటూ ఆలస్యంగానైనా ఈ నెల్లూరు సుబేదార్‌ను గూర్చిన కథనం వొకటిసంతరమయినా ఇస్తున్నాను.

బ్రిటిష్‌వారు మన దేశానికి వచ్చిన మొదటిరోజుల్లో వారికి చెప్పుకోదగిన సైన్యాగారమంటూలేదు. 1628లో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంవద్ద వారు మొదట స్థావర మేర్పర్చుకున్నపుడు వారి సైన్యాగారంలో 28 మంది సోల్జర్లు, 12 ఫిరంగులసామగ్రిమాత్రమేవుండినాయి. తర్వాత 1644 లో తమ స్థావరాన్ని మద్రాసుకు తరల్చుకొని వెళ్ళినపుడు సోల్జర్లుగా 30 మందికంటే ఎక్కువలేరు. మరో వంద ఏళ్లకుగాని వారికి మిలటరీ మనస్తత్వం ఏర్పడలేదు, తగిన మిలటరీ నిర్మాణం చేసుకోలేదు.

1744 లో ఇంగ్లీషువారికీ ఫ్రెంచివారికీ యుద్ధం రేగింది. ఫ్రెంచివారికి ఆ వ్వట్లో మంచి సైన్యబలగమే వుండింది. 1746 లో ఫ్రెంచివారి హస్తగతమైంది మద్రాసు; ఆర్కాటు నవాబునుండి బ్రిటిష్‌వారికి ఏలాంటి సాయమూ అందలేదు. అప్పుడు కడలూరు కోటలో వుండిన బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ గవర్నరుగారిపై రక్షణ బాధ్యత పడింది.

> — సేకరణ —
>
> బంగోరె

ఈ అపజయం తర్వాతగానీ బ్రిటిష్‌వారు కలవెల్చుకోలేదు, ఆ తర్వాతే పెద్ద సంఖ్యలో సిపాయిలను నియమించుకో సాగారు, మిలటరీ నిర్మాణంపట్ల దృష్టి మరలించారు. మళ్ళీ తిరిగి 1749 లో ఫ్రెంచి- బ్రిటిష్‌వారిమధ్య సంధి ఏర్పడి మద్రాసు బ్రిటిష్‌వారి చేతులోకి వచ్చినా– కొన్నేళ్ళపాటు, దాదావు పది పదిహేనేళ్ల పర్యంతం ఫ్రెంచివారికీ బ్రిటిష్‌వారికీ మధ్య యుద్ధవాతావరణమే వుంటూవచ్చింది. చిల్లరమల్లర యుద్ధాలే కొనసాగుతూ వచ్చాయి. ఈ కాలంలో మేజర్ స్ట్రింగర్ లారెన్సు, కెప్టెన్ క్లయివ్‌ల అధ్వర్యంలో బ్రిటిష్‌వారి మద్రాసు మిలిటరీశక్తి బలపడింది, ఫ్రెంచివార్ని పూర్తిగా అణగద్రొక్క గలిగారు. ఫ్రెంచివారి క్రిందవున్న సైన్యం బ్రిటిష్‌వారి వైవసమవుతూవచ్చారు.

ఈ యుద్ధాల్లో బ్రిటిష్ మిలిటరీ వ్యూహాల్లో ప్రముఖపాత్రను నిర్వహించి అగ్రపీఠాన్నలంకరించి మద్రాసు రెజిమెంట్‌లో బ్రిటిష్‌వారి క్రిందవున్న మొత్తం సిపాయిలకు కమాండెంట్‌గా నిర్వాహకం చేసి ఈస్టిండియా కంపెనీవారి ప్రత్యేక బహూకరణకు పాత్రమైన నెల్లూరు సుబేదార్ కథ వొకటివుంది.

1752 లో మే 8 తేదిన ఉటతూరువద్ద ఫ్రెంచివారిపై విజయం సాధించినపుడు క్లయివ్‌కు కెప్టెన్ డాల్టన్ అనే ఆయన తన రిపోర్టులో ఇట్లా తెలియజేసాడు:– "మీ నెల్లూరుసిపాయిలు అసామాన్యులు, ముఖ్యంగా నెల్లూరు సుబేదారు అగండుడు. అతని మీదనే నేను అసాంతం ఆధారపడ్డాను– your Nellore sepoys are glorious fellows and their subadar as good a man as ever breathed. He is my sole dependance.)"– అంటాడు. ఈనెల్లూరు సుబేదారే మహమ్మద్ యూసఫ్‌ఖాన్.

ఫ్రెంచివారితో జరిగిన పై యుద్ధ పరంపరల్లో ఘనవిజయాలను సాధించినందుకు ఈస్టిండియా కంపెనీవారు మేజర్ స్ట్రింగర్ లారెన్సును లెఫ్టనెంట్ కల్నల్‌గా రాయల్ కమీషన సత్కారాన్నందజేయడమేగాక వజ్రాలతో పొదిగిన వొక ఖడ్గాన్నికూడా బహూకరించారు. కెప్టెన్ క్లయివ్‌కు కూడా మరో ఖడ్గాన్ని బహూకరించారు. విశేషమేమిటంటే వీరితోబాటుగా, మన మహమ్మద్ యూసఫ్‌ఖానుకు కంపెనీ సిపాయిల కమాండెంట్‌గాచేసి వొక స్వర్ణపతకాన్నికూడా ఇచ్చి ఘనసత్కారం చేసారు.

మనదేశంలో బ్రిటిష్ మిలిటరి చరిత్ర తొలిరోజుల్లో 'నెల్లూరు సుబేదారు' యూసఫ్‌ఖాన మొదటి భారతీయ కమాండెంట్‌గా ఖ్యాతిపొందాడన్నమాట!

సెంట్ జార్జిఫోర్ట్ గవర్నరు–కౌన్సిల్ చేత 1755 మార్చి 27 తేదిన యూసఫ్‌ఖానకు బహూకరింపబడిన 3 ఔన్సుల $2\frac{1}{4}$ పెన్ని వెయిట్ల బరువుకలిగిన (3 oz $2\frac{1}{4}$ dwt.) బంగారుపతకంమీద వొకవైపు ఇంగ్లీషులో as a distinguishing mark of his bravery and good service (అతని ధైర్యసాహసాలకు, మంచి సర్వీసుకు ప్రత్యేక పరిగణనగా బహూకరింపబడినది)- అని వ్రాయబడింది. మరోవైపు పర్షియన్ లిపిలో ఈక్రింద విధంగా వ్రాయబడింది– "ధైర్యసాహసాలతోకూడిన సోల్జరుగా, నేర్పు నిపుణతలు కలిగిన మిలిటరీ ఆఫీసరుగా, విధేయుడైన అధికారిగా భావితరాలకు వుదాహరణగా వుండేందుకు; ఇంగ్లీకంపెనీ సిపాయిల కమాండర్ మహమ్మద్ యూసఫ్‌ఖాన బహాదూర్‌కు అతని ధైర్యసాహస పరాక్రమాలకుమెచ్చి సెంట్ జార్జిఫోర్టు గవర్నరు–కౌన్సిల్‌వారిచే బహూకరింపబడినది"– అనివుంది.

కంపెనీ సిపాయిల కమాండెంట్‌గా ఆ తొలిరోజుల్లో యూసఫ్‌ఖాన నిర్వహించిన ప్రధానమైన పాత్రనుగూర్చి Orme (ఆర్మ్) అనే ఆయన వ్రాసిన- Military transactions in Indostan- అనే గ్రంథంలో మరికొన్ని ప్రస్తావనలు దొరుకుతాయి. 1758 నవంబరులో మద్రాసు రెజిమెంట్‌లో మొదటిదఫాగా గుర్రపుదండును నిర్మించాలనుకున్నప్పుడు 500 గుర్రపుదండును ఖరీదుచేసి తగిన తాలిమను నియమించేందుకు యూసఫ్‌ఖానకు సంపూర్ణాధికారం యివ్వబడిందట.

1746 లో మద్రాసును ఫ్రెంచివారు స్వాధీనం చేసుకున్నపుడు తొలుత తన సైనికజీవితాన్ని ఫ్రెంచివార్క్రింద ప్రారంభించి తర్వాత బ్రిటిష్‌వారి మిలిటరీలోకి వచ్చి అనతికాలంలో అగ్రశేణి హోదాలోకి వచ్చిన నెల్లూరు సుబేదార్ యూసఫ్‌ఖాన్ 1763 వచ్చేసరికి దిక్కులేనిచావు చావవల్సి వచ్చింది!

1763 లో ఆర్కాటునవాబుకు మధుర-తిరునల్వేలి జిల్లాలకు ఇజారాదారు (renter) గా నియమింపబడి, ఒక తిరుగుబాటు పుద్యమంలో దిక్కుతుని ఫ్రెంచివారి వైపుకు చేరిపోతాడు; మద్రాసునుండి వచ్చిన ప్రత్యేక సైనిక సాయంతో ఎంతో కష్టంమీద యీ తిరుగుబాటును అణచివేసి, యూసఫ్‌ఖానను బందీచేసి ఉరిశిక్ష విధిస్తారు నవాబు.

నెల్లూరు సుబేదార్ యూసఫ్‌ఖాన మరణంతో మద్రాసు రెజిమెంట్ సృష్టించిన వొక గొప్ప సోల్జర్ అధ్యాయం ముగిసింది, దురదృష్టవశాత్తు అటునుండి 'ఇండియన్ కమాండెంట్' హోదా యే తొలగింపబడి, భారతీయులపట్ల బ్రిటిష్‌వారిలో అపనమ్మకమేర్పడింది. బ్రిటిష్ ఆర్మీలో భారతీయులకు శాశ్వతంగా క్రింది హోదా పుద్యోగాలే శరణ్యమైనవి.

–ఇదీ, మద్రాసు రెజిమెంట్ ఏర్పడిన ఆ తొలిదినాల్లో వెలుగు వెలిగిన నెల్లూరు సుబేదార్ యూసఫ్‌ఖాన్ సంక్షిప్త చరిత్ర.

శివారెడ్డి పద్యాలు

విడవలూరు

విడవలూరుగాథ విన్నార, కన్నార
యిట్టి వింత మీరలెన్నడేని,
అక్క మస్తనమ్మ ఆపూరు సర్పంచి!
నక్షలైటుభార్య నాయకమణి!

నాకు బాధలేదు నక్షలైటన్నంత,
మగవయున్న కడుపు మంటగాదు
విడవలూరురెడ్లు పడుపాట్లు అగచాట్లు
విన్నకొలది మనసు వికలమాయె.

అయిపోయింది టైము అవసానకాలమ్ము
దాపరించె, వృత్తి కాపుజాతి
కేదోవత్స, యింక యేడ్చి లాభంలేదు
వగచి సుఖములేదు వదిలిపెట్టు!

డాక్టర్ పి. సి. రెడ్డి

పి. సి. రెడ్డిగారి అనుపత్రికిపొయ్యి
కెన్నుదీసుకున్న రెండ్రినాలు
మిద్దెమీదరూము, బుద్ధిబుట్టా నాకు
తిరిగిరాను, రెంటు తీసుకోల.

కవిని మధ్యమధ్య కనిపించమంటాడు
పొయ్యి పోక తలికె చెయ్యికాలు
లాగివట్టి కడ్డి లోగాకు నెడతాడు
ముడత పిండిజల్లి ముక్కుకాడ!

బుద్ధిశాలి నరుసు బ్రాహ్మకు అమ్మార్ని
నన్ను బాది వొక్క నవ్వునవ్వి
ఏదోయేదో చెపుకు సూదిమందిస్తుంటె
చిమగిట్టినట్టె చెనబుట్టె.

నెఅదాత బుచ్చినాయ్డు

నిగ్గుమంది కడుపు నిత్యప్రోలు కాలేవి
దాత బుచ్చినాయ్డు పూతయుకుడు
భువినివిడి తాను దివిజేరినాడన్న
కీర్తిశేషుడన్న వార్తదెలిసి!

సింగరాజు

కమ్యూనిస్టుపార్టి కామండు సింగ్రాజు
పట్టుమంది తిరిగి పైకివొమ్మె,
తొల్లిపూజాఫలము నెల్లూరుజిల్లాకు
అప్రతిష్ఠ, హాహో సుప్రభాతం!

అడిగెడిక్కులేదు అడుగంటిపొయ్యింది
దేశభక్తి, దీనిదానకైరి
మాన్యాభక్తులైరి మాస్టరు బుజ్జిల్
బంకమట్టి బుద్ధి సంకుచితము!

జనవుపెన్నెనోరు, సంస్కారమున్నోరు,
మందిబెద్ద అలోచించువారు
తప్పుదారిద్రొక్కి పప్పులో అడుగెస్తె
చేన కంచమేస్తె చేసేదేంటి?

జనార్దనరెడ్డి

పట్టివాడుగాదు వట్టికెక్కినవాడు
గట్టుకెక్కినోడు మనుదుగాదు
అవిజయమ్ముబయము అవిరెండుతుల్యమ్ము
తజ్ఞలైన కార్యకర్తలకును.

స్మృతి సంజీవి

పుష్పకోని తిరిగి బుద్ధ్యేవిత్తుకలోన
పట్టి సుమాశాన్ని పట్టికెల్ల
సంబరిప్పి స్మృతి సంజీవియుంచేలు
దర్శపామ్మనర్ద వాళ్ళుయెవా!
స్మృతులైనవారు మళ్ళి మాన్యారిచ్చి
అదరింపు కవులు అంతమయెె,
కమ్మ వట్టిమైనలు కడుపుకొస్తది సంజీవ!
కాలకొలదిమము కవులుపొత్తు!

వారం....వారం

(8వ పేజీ తరువాయి)

కోరడం తప్పుగాదు. కాని బహుసంకల్పంతో ప్రజలకు ఫలానా విధంగా సేవచేసే ఉద్దేశ్యంతో దానిని చేయ్యండి. ఆ విధంగా అమలు పరచండి. ఎవరు వద్దన్నారు? కాని, మా అధికారాలకోసం, ఆ దాహంతో వచ్చిన పోటీలలో, దేశాన్ని పాడుచేసే శక్తుల వశం చేయకండి! ఈ హితవు పెడచెవిన పెట్టి మీరు నడుచుకుంటే, మీ సీటును మాకు విడగడితేసే స్వచ్ఛమైన జాతీయ, ప్రజాస్వామిక, సోషలిస్టు శక్తులు రాకపోవు. ఆ పరిణామానికి స్వాగతం పల్కడానికి మేమంతా సన్నద్ధులం అవుతూవున్నామని మనవిచేయడం.

అమ్మకము

1 హా. ప. ELGI URECA ఎర్ కంప్రెసర్ సెట్, హోస పైపుసెట్టుతోసహా కొంతకాలముమాత్రమ పుపయోగించి, మంచి కండిషన్‌లోనున్నది. తక్షణం అమ్మకమునకు సిద్ధముగా నున్నది. కావలసినవారు ఈక్రిందివారితో సంప్రదించండి.

జి. చంద్రశేఖర రెడ్డి,
అడ్వకేటు – రాజవీధి,
గూడూరు.

నర్సారావుపేట డి.ము.కోర్టులో

O S 298 of 69 I A 2214 of 69

I A No 2215 of 69

జవ్వాజి వెంగళయ్య —పిటీషనరు (వాది)

1. గుంటుపల్లి మధుసూదనరావు 2. యీ. శేషప్రసాదరావు 3. యీ. లక్ష్మీకాంతమ్మ 4. యీ. బుజ్జమ్మాయి–1 నుండి 4 మైనర్లయినందున గార్డియన్ తల్లి సరోజిని 5 యీ. సరోజిని 6. యీ. సుబ్బాయమ్మ సాకిన గుంటూరు కాం వాగాయపాలెం

ఈ నెంబరులో 2-వ ప్రతివాది అయిన గుంటుపల్లి వెంకటసుబ్బయ్య పుత్రక వెంకటసుబ్బారావు చనిపోయినందున రెస్పాండెంట్లను వారసులుగాచేర్పించమని ఐ. ఏ. 2214/69 ప్రకారం 1 నుండి 4 రెస్పాండెంట్లు మైనర్లయినందున 5-వ రెస్పాండెంటును గార్డియన్‌గా అపాయింటు చేయించవలసినదిగా ఐ. ఏ. 2215/69 ప్రకారం పిటీషనులు దాఖలు చేస్తూ వార్కి నోటీసునిమిత్తమున్ను గార్డియన్ నోటీసు నిమిత్తమున్ను 6-8-70 తేదికి వాయిదా వేసినారు. వాయిదారోజు రెస్పాండెంట్లకు అక్షేపణలున్నయెడల పైకోర్టువారియెదుట 11 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల ఎక్సుపార్టీగాతీర్మానించబడును.

—S N S సోమయాజులు, అడ్వకేటు.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No 7 of 1970

వేట వెంకటరమణయ్య —పిటీషనరు

Nill —రెస్పాండెంటు.

ఇందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమేమనగా:- పైనుదహరించిన, పిటీషనరు వేట కంఠరమ్మకు వారసునిగానే తెండి సర్టిఫికేట్ సర్టిఫికేటు యిప్పించవలెనని పిటీషను దాఖలుచేసికొన్నందున అందుకు సంబంధించి ఎవరికైన అక్షేపణవున్నయెడల, పైకోర్టుకు 1-8-70 తేదిన ఉదయం 11 గంటలకు హాజరై అక్షేపణను తెలుపుకొనవలెను. లేనియెడల పిటీషను ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

— ఆదాలి సుబ్రహ్మణ్యం, ప్లీడరు.



- మనబస్సుల్లో ప్రయాణాలు
- బుచ్చిసమితి గ్రామాల తుపాను నిధు
- ఉలవపాడు టీచర్ల హెచ్చరిక

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. పిరదాపువా
ని వారి కార్యక్రమం—
17 తేది ఆత్మకూరు; 18, 21, 22, 23, 24, 29, 30 తేదులలో నెల్లూరు.

అక్కంపేట మరణం

నెల్లూరులాలా అక్కంపేట పర్వే
ఎల్ (పెనుబెంబలు శ్రీ మునుసూరు నారప
డ్డి తండ్రి యోగారెడ్డి 1 తేది కాల
ర్మం చెందారు. రామరెడ్డి వయసు
లో మాకు తెలియకాని, బాగా పిల్ల
డుగానే కనబడతారు. తండ్రిమరణం
ది విచారకరంగా వుంటుంది. అయనకు
ు పాపుతాం

అల్లంపాడుబస్సు

ఇది లేమంటిన్నుడే తెలిసిపోయిన్నుండి;
ంగా వుట్టింది. ఈ బస్సు రోజూ తిర
ము; కానివరకు పోయిందనే నమ్మకం
ము. 4 తేది రాత్రి 9 కి గూడూరులో
ుబేసి, రాత్రి 12 కు అల్లంపాడుకు
రింది. ఎన్నరోజులు బాధపడమంటారు,
ఇన్నుతో! —ఓ. వ.

పురిణిబస్సు

11 తేది పురిణి బస్సులో నెల్లూరులో
యంత్రం 6 గంటలకు ఎక్కాము; రాత్రి
కి కదలింది. కొడవలూరులో అల్లూరు
ం. ఐ., కానిస్టేబిల్ ఎక్కారు. బస్సు
మపూరు ద్రా.టిరోడ్డువద్దకు పోయ్యే
కి 10 అయింది. ఆ వేళలప్పుడు ఆ
స్సును పురిణికి పోనివ్వండా అల్లూరుకు
మ్మన్నాడు ఎస్. ఐ. గారు. అయ్యా! బసు
ంచేపు బస్సులో కూర్చొని పిల్లబల్ల,
కమగ అందరూ దిగి వేసారిపోయి
న్నారు; మమ్మల్ను పురిణిలో వదలి,
ర్వాత అల్లూరుకు తీసుకపోండి అని అడి
ను. అయనగారు మండిపడ్డాడు;
న్నుదేశాడు; దుర్భాషలాడాడు. అఖ
ర బస్సు మమ్మ పురిణికే పాయించను
ము. ఈ రోజుల్లో కూడా ఎంత ఔదార్య
నా చూడండి!

కావలి సంఘం

కావలిలోనూ పెన్షనుల ప్రభుత్వుల
ంఘం నిర్మాణమైంది. శ్రీ పెండెం వెంక
శ్వర్లు అధ్యక్షుడు, శ్రీ నాగభూరు
మేశ్వరరావు కార్యదర్శి.

ఋచ్చి పంపకాలు

నిద్దెపురం, తరుణిబాయి, రామనంద్ర
ం గిడుగుకాలనీలోని 850 కుటుంబా
కు కుటుంబానికి రెండు చీరలు, ఒక
పంచను కావలి ఆర్. డి. ఓ. రాజ
పాల్‌సింగుగారు పంచిపెట్టారు. అంతే
మపోను బాధితులైన తరుణబాయి
ఆనులకు రు. 13000 లు తక్కువి
డాలు ఇచ్చారు. పెనుబల్లి హరిజనులకు
1800లతో మూడు ఎలక్ట్రిక్ మోటార్లు
ఇవ్వబడినవి. ఆన్నావెడ్డిపాలెం హరిజ
ం అందరికి రు. 1200 లు తక్కువి
లిచ్చారు. ఈ పంచక కార్యక్రమాల్లో
ల్గొన్నారు శ్రీ మాలకొండయ్య, ఓ. డి. ఓ.

పల్లెలు

- పిందట సిండికేట్ ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్-ఇంక అన్యాయంగావుందా, నారాష్ట్రంవస్తూ నేను చెప్పిన కార్యక్రమాల్ను ఇంతవరిగా తోసేయడంతగునా -అని లబోదిబోమన్నాడు. అపర్యా సి.బి. గుప్తా ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అమెయు. పి. లో పర్యటనలు జరిపిన తీరు, గు ఇరాష్ లో చేసిన పర్యటనతీరుపై దాదాపు ఈరభం విమర్శలే వినవచ్చాయి. వించేస్తాం! అమె చేతానికి ప్రధానమంత్రే కాదు, ఇందిరాకాంగ్రెస్‌కు నాయకురాలు కూడా. ఎవరిపిల్లలు వారివి.

- ఇవనంమం మంత్రులు రాజీనామా ఇచ్చి, తన ఆకాలి పక్షంలోని కొందరు ప్రతిపక్షంలో చేరిపోయిన తర్వాత మైనారిటీలో పడిపోయిన పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ఐవల్ ఇప్పుడు ఇండిపెండెంట్ కాంగ్రెస్‌తో చోమామీడుతూ వాళ్ళ ను తనవైపుకు లాక్కొని పరిస్థితిని నర్దుబాటు చేసుకోవస్తున్నాడు. రేపు 24 తేది అసెంబ్లీ సమావేశంనాటికి ఈ నర్దుబాటు నవలం కావచ్చునని తోస్తున్నది. కొరా అలనాడు వసుదేవుడు గాడిదకాళ్లు పట్టుకోవడం విన్నాంకాని ఇప్పటి రాజకీయ నాయకులు ఇంత బరితెగించి వ్యవహరించగలరని అనుకోగలమా?

- కేరళలో ఎలక్షన్ కమిషన్ అధిపతి శ్రీ సేన్ వర్మ వివిధ పార్టీల వారితో మంతనాలుజరిపి తన పర్యటనను ముగించుకొని ఢిల్లీ చేరుకున్నారు. మధ్యంతర ఎన్నికలతేదీ యింకా నిర్ణయంకాలేదు; అసెంబ్లీ రద్దయినా అచ్యుతమీనన్ మంత్రివర్గం యింకా రాజీనామా ఇవ్వలేదు. మధ్యంతర ఎన్నికలు సెప్టంబరులో జరగాలని మంత్రివర్గం చేసిన నిర్ణయం; ఇంకాస్త ఆలస్యంగా జరగాలని మార్క్సిస్టుల వాదన.

- ఉత్తరప్రదేశ్ సమాచార మంత్రి జెండా సింగ్ జూన్ 11 తేది సమర్పించిన రాజీనామాను మొన్న జులై 11 తేదిన గవర్నరు బెనవాడ గోపాలరెడ్డి ఆమోదించారు. ముఖ్యమంత్రి చరణ్‌సింగ్ బిజెడి-ఇందిరా కాంగ్రెస్ ఐక్యత మంతనాలమధ్య మూగినలాడిపోతున్నాడు. రేపు 19 తేదిన మరో ఐదుగురు కొత్తమంత్రుల్ను నియమించుకుంటారని వార్తవచ్చింది.

- ఆర్. ఎస్. ఎస్., జమాయత్ ఇస్లామి సంస్థలు రెండిని నిషేధించే కానూనాను రేపు జులై 27 న ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలోని ప్రవేశపెట్టాలట. మరి నర్వకైట్లో?

- లండన్ సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచిలో 12 లక్షల స్టెర్లింగులు విలువచేసే బిల్లుల మార్పిడిలో గోల్‌మాల్ వ్యవహారం ఆ మధ్య చదివాం. నవరు బ్యాంకు మాజీ మేనేజర్ శ్రీ సాదిఖ్‌షేఖ్ గత రెండు నెల్లనుండి లండన్‌లో కాపరా వడం వేదనికూడా విన్నాం. ఇప్పుడీ మహానుభావుడు బ్యూనోస్ ఎయర్స్‌ను మూరిస్టుగావచ్చి, అక్కడ కాళ్లచేతులు కట్టి వేయబడి వాక పాంథెఁవద్ద స్పృహ కోల్పోయి పడివుండగా పోలీసులు అరెస్టు చేసారట. ఈ కేసు విషయమై స్కాట్ లెండ్ యార్డు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

- ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లండన్ రామకురాలు క్రిస్టిఁకీంర్ జీవితాన్ని వాక డేనిష్ చలనచిత్ర సంస్థవారు పెండితెర కెక్కించారట. ఆసినిమాను బ్రిటిష్ నిషేధించిందట.

- దక్షిణ వియత్నాం విప్లవప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ మేడమ్ నుయెన్‌థిన్ ఇండియాలో అరు రోజులపాటు పర్యటించేందుకు రేపు 18 తేది రాబోతున్నది. ఆమె ఇండియాకు రావడానికి శేదసి, ఆమె పర్యటనసందర్భంగా ప్రభుత్వ నిధులమంజేసి ఖర్చుపెట్టకూడదని ఢిల్లీ హైకోర్టులో రిట్ వేసివున్నారు. జె. వి. కృపలానిగారి అధ్యక్షాన 15 మంది పార్లమెంటు సభ్యులకూడా ఆమెను ఇండియాకు రానివ్వకుండాచూడాలని ప్రకటన వారికి జారీచేసారు.

కడప డి॥ మున్సి॥ కోర్టులో

E. P. 376 of 69 O. S. 85 of 69
పశికూరి వెన్నపుల్లయ్య —పిటీషనరు.
(డి. హో.)
గండి నాగన్న—రెస్పాండెంటు (జె. డి.)
రెస్పాండెంటు కాలాకు చెల్లించాలుదాలా
స్థావరాస్తిని హైకోర్టువారిఎదుట 10-8-70
తేదిన పగలు 11 గం. వేలంవేయబడును.

— షెడ్యూలు —

కడప తాలూకా, అంబవరం గ్రామం పొలంలో (1) సర్కారువుంజి డి. నెం. 1000/3 రు యు 2-24 క్లు తరం రూ. 1-10 లు, యీ హైకి యు 0-80 క్లు తరం రూ. 0-78 లు, యిందుకు చెర్కు బంది వివరం: [తూ] వెనకటపాటి వాసు మంతు భూమి [ప] వాటురూరు సుబ్బా రెడ్డి భూమి [ద] బశిరెడ్డి సుబ్బారెడ్డి భూమి [ఉ] బశిరెడ్డి చిన్న అంకాళుగారి పెద్ద బోబయ్య భూమి.
డిక్రిహోల్డరు అందాజాక్రయం రు. 600 లు.
—వి. సి. ఓబుల్ రెడ్డి, అడ్వకేటు,

ఈవారం విశేషాలు

(13వ పేజీ కొరవ)

అది హింసాత్మకంగాకూడా పరిణమించింది.
ఈరోజు 17తేది ఒక్కరోజున గవర్నరు శ్రీ ధావన్ ఆహ్వానంపై ప్రధాని ఇందిరమ్మ కలకత్తాకు త్రిప్పవేసుకున్నది.
అవి —యివి

- బ్రెజిల్‌పాకమ్యూనల్ అల్లర్లనుప్రభుత్వంనియమించిన మిశనర్ట్ర్రిబ్యూనల్‌గా విచారణ జరపడానికి వచ్చిన పాట్నా హైకోర్టు రిటైర్డుజడ్జి శ్రీ కె. కె. దత్తా మొన్న రాంచీలో నడిచివెళ్తుండే ఎవరో దొరవ్యక్తి వచ్చి కొడిచి పారిపోయాడట. నెత్తురు గాయం తగిలిందికాని ప్రాణికి భయపడ్డాడట. మన కమ్యూనల్ అలేశాలు యిట్టా వున్నాయి.

- రేపు 18 తేది నుండి మూడు రోజులపాటు మైసూరులో ఇందిరమ్మ పర్యటిస్తున్నది. ప్రధానంగా తన పార్టీ పనుల్లోనే నిమగ్నమై, పార్టీ సభల్లోనే పాల్గొని వెళ్లిపోతున్నది. రాష్ట్రప్రభుత్వం పది కార్యక్రమాలు సూచించగా అమె అందులోని పోకేవారి కార్యక్రమంలో పాల్గొనగలనని సూచించిందట. దాని

Tirumala Tirupati Devasthanams,

TIRUPATI

INFORMATION TO THE PUBLIC

The Tirumala Tirupati Devasthanams, Board of Trustees in their meeting held on 30-6-1970 have resolved to revise the rates of the following Utsavams and offering of Panyara Prasadams. This change of rates will come into force from 1-8-1970.

1.	Kalyanotsavam	Rs	700 00
2.	Sahasrakalasabhishekam	,,	1500 00
3.	Thiruppavada	,,	2250 00
4.	Koil Alwar Tirumanjanam	,,	1745 00
Prasada Panyarams:			
1	Dadyodanam	,,	35 00
2	Pulihora	,,	50 00
3.	Pongal	,,	60 00
4	Chakkarapongali	,,	75 00
5	Sakarabath	,,	70 00
6.	Kesaribath	,,	80 00
7	Seera	,,	170 00
8	Payasam	,,	100 00
9.	Laddu	,,	300 00
10	Vada	,,	130 00
11	Poli	,,	110 00
12	Tentola	,,	115 00
13.	Appam	,,	85 00
14.	Sukeelu	,,	70 00
15	Jilebi	,,	225 00
16.	Dosai	,,	65 00

The GRIHASTAS are also requested to note that those who have paid at old rates during the previous months and fixed Utsavams during the month of August and after have to pay at the revised rates only duly paying the balance due in this regard.

M. Chandramouli Reddy
Executive Officer.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street Nellore (A. P.)